www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 2 VOLUME : 2 | సంచిక: 10 ISSUE : 10 | శనివారం, 30 మే, 2026 SATURDAY, MAY 30, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## కాటేసిన కల్తీ మద్యం!

- 14మంది మృత్యువాత.. పలువురి పరిస్థితి ఆందోళనకరం • మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఘటన • మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం: వైద్యులు
- మద్యం సరఫరా చేసిన ఇద్దరు నిందితుల అరెస్ట్ • పింప్రి ఏసీపీ సచిన్ హిరే వెల్లడి

2



## కొనుగోళ్లలో మాదే రికార్డు

- ఇప్పటికే 60 లక్షల టన్నులు కొనుగోలు చేశాం • ఏపీ 24, తమిళనాడు 12, మహారాష్ట్రలో 3 లక్షల టన్నులే సేకరణ • రైతులకు ఈ నెల 28 నాటికి రూ.11,050 కోట్లు చెల్లించాం • వరి ఉత్పత్తి పెరుగుతుంటే.. సేకరణ టార్గెట్‌ను కేంద్రం ఏటా తగ్గిస్తోంది • బీజేపీ నేతలు కల్లాల చుట్టూ తిరిగే బదులు ఢిల్లీకి వెళ్లి టార్గెట్ పెంచాలి • బీఆర్ఎస్ హయాంలో టార్గెట్‌లో ఎన్నడూ 50శాతం మించి కొనలేదు • పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి • ఎమ్మెస్పీ ప్రకటించి వదిలేస్తే.. పంట ఎవరు కొనాలి?: తుమ్మల

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 29: ప్రస్తుత సీజన్‌లో దేశంలో అత్యధిక మొత్తంలో ధాన్యం కొనుగోలు చేసింది తెలంగాణ ప్రభుత్వమేనని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో 60 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుచేస్తే... ఏపీలో 24 లక్షలు, తమిళనాడులో 12 లక్షలు, మహారాష్ట్రలో 3 లక్షలు, కేరళలో 2 లక్షల టన్నులు మాత్రమే సేకరించారని చెప్పారు. కేంద్రం అనుమతిచ్చిన దానికి మించి రూ. 16,479 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

## ఎస్ఐఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

### కొందరు ఎమ్మెల్యేలు జమీందార్ల లెక్క వ్యవహరిస్తున్నరు

- అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ • పార్టీని, ప్రభుత్వాన్ని వదిలి సొంత ప్రచారంతో సరి • చేద్దామనుకున్న కార్యకర్తలనూ చేయనివ్వడం లేదు • పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి చురకలు • పార్టీ నేతలంతా ఎస్ఐఆర్‌కు సిద్ధంగా ఉండాలి • మంత్రులూ డ్యూటీలు వేసుకుని పనిచేయాలి • నాకూ ఒక నియోజకవర్గం కేటాయించండి • ఈ నెల రోజులూ పార్టీకే సమయం కేటాయించాలి • కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే 29: కొంత మంది ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు జమీందార్లు లెక్క వ్యవహరిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో వారియర్ల లెక్క పని చేశారని గుర్తు చేశారు. ఇప్పుడా కార్యకర్తలను ఎమ్మెల్యేలు కొందరు తమ వ్యక్తిగత ప్రచారానికే పరిమితం చేస్తున్నారని తప్పుబట్టారు. ఎమ్మెల్యే కూర్చుంటే, నిలబడితే, టెంకాయ కొడితే ఫొటోలు తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికే కార్యకర్తలను పరిమితం చేస్తున్నారని చెప్పారు. వారిని ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రచారం చేయనివ్వడం లేదని కుండబద్దలు కొట్టారు. రాహుల్‌గాంధీ, టీపీసీసీ చీఫ్, సీఎం ఇచ్చిన సందేశాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న కార్యకర్తలను ఆ ఎమ్మెల్యేలు పట్టించుకోవట్లేదని, ఆయా ఎమ్మెల్యేల వ్యక్తిగత మిగతా 2లో..



## యుపిపిఎస్‌సిని చూసి నేర్చుకోండి

- విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆందోళనకు బాధ్యులెవరు? • పేపర్ లీక్ విషయంలో జవాబుదారీతనం ఉండాల్సిందే • నీట్ పేపర్ లీక్‌పై మరోమారు సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ, మే29: నీట్ యజీ పరీక్ష పేపర్ లీక్ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పర్యవేక్షణా యంత్రాంగాలు, సంబంధిత కమిటీలు ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఉల్లంఘన ఎలా జరిగిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇలాంటి సంఘటన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మానసిక క్షోభను కలిగిస్తుందని, వారిని ఇలా నిరాశపెట్టడం సరికాదని అభిప్రాయపడింది. పేపర్ లీక్ విషయంలో లోపాలకు జవాబుదారీతనం ఉండాల్సిందేనని, అప్పటి వరకు అసలు సమస్య ఆగదని వ్యాఖ్యానించింది. అయితే, యువత ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి వెల్లడించారు. పరిస్థితిని ప్రధానమంత్రి మిగతా 2లో..

## నీట్ పేపర్ లీకేజీ దోషులను వదలం

- వారిని కఠినంగా శిక్షించి తీరుతాం
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



2 లో..

## రైతులు సేంద్రియం వైపు మారాలి

- సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం పదిలం • ప్రజలు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి • రైతులు పంట వ్యర్థాలను కాల్చొద్దు • ఆయిల్ పామ్ అమలులో తెలంగాణ అగ్రస్థానం • సాగులో తెలంగాణ వాటా 36 శాతంగా నమోదు • వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే29: హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఆర్గానిక్ మేళా ప్రదర్శన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యత, సాగు విధానాలు, ఎదురవుతున్న సవాళ్లపై రైతులను అడిగి తెలుసుకున్నారు. S్రష్టంలో సేంద్రియ వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు ఆర్గానిక్ సాగు వైపు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఆహార పదార్థాలు రసాయనాల ప్రభావంతో కలుషితమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక దిగుబడుల కోసం అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల నేల సారవంతత దెబ్బతింటోందని తెలిపారు. అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రసాయనాలతో పండించిన పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రజల్లో అనేక ఆరోగ్య సమస్యలు



పెరుగుతున్నాయని, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కూడా ఇది ఒక కారణంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రులు వేగంగా విస్తరిస్తుండటానికి ప్రధాన కారణాల్లో ఆహారపు అలవాట్లు, రసాయనాల ప్రభావం కూడా ఒకటని ఆయన అభిప్రాయపడ్డారు.సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం, ప్రజల ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు ఉత్పత్తి చేస్తున్న ఆర్గానిక్ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల నుంచి వినియోగదారులు నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సూచించారు. 'రజలు ఎంత ఎక్కువగా ఆర్గానిక్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తే, అంత ఎక్కువగా రైతులు సేంద్రియ సాగు వైపు ఆకర్షితులవుతారని, తద్వారా ఆరోగ్యకరమైన ఆహార వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. రైతులు, వినియోగదారులు, ప్రభుత్వం సమన్వయంతో పని చేస్తేనే సమాజానికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అలాగే రైతులు పంట వ్యర్థాలను పొలాల్లో కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించాలని సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు నేలలోని సూక్ష్మజీవులు నశిస్తాయని, ఇది భూమి సారంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని మంత్రి తెలిపారు. రైతులు పంట వ్యర్థాలను సద్వినియోగం చేసుకుంటూ సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు. మిగతా 2లో..

## క్యూర్ పరిధిలో పేదలు సంతృప్తి చెందేలా ఇళ్ల డిజైన్

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే29: పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సౌకర్యవంతమైన, భద్రమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణాల్లో జీవించే పేదవాడికి తన జీవనోపాధికి ఇబ్బంది లేకుండా గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌కు అనుగుణంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మిగతా 2లో..





2 లో..

## గురుకులాల్లో సీట్ల భర్తీకి భారీ స్పందన

- ఫేజ్‌1లోనే 18,401 సీట్లు భర్తీ • అణగారిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య • సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం • సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సంపుటి: 2 సంచిక: 10 వార్త వేదిక సూర్య శనివారం, 30 మే, 2026

# రైతులు సేంద్రియం వైపు మారాలి

**ఆయిల్ పామ్ అమలులో తెలంగాణ అగ్రస్థానం**

ఆయిల్ మిషన్ ఆన్ ఎడిబిల్ ఆయిల్' ఆయిల్ పామ్ అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో సాధించిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. జాతీయ ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ వాటా 36 శాతంగా నమోదయిందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 2021‘2026 మధ్య దేశంలో 2.73 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు అయిందని తెలిపారు. అందులో 98,112 హెక్టార్లతో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రైతుల కృషితోనే ఈ అగ్రస్థానం సాధించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం1.16 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని చెప్పారు. 79,448 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని ఆయన గణాంకాలతో సహా వివరించారు. రైతులకు ఎకరాకు రూ.2 నుంచి 3 లక్షల వార్షిక ఆదాయం అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తుందన్నారు. ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు రూ.23,501/ మెట్రిక్ టన్ను గిట్టుబాటు ధరగా ఉందని తెలిపారు. Tగుమతి సుంకం పెంపుతో ధర రూ.25,000 వరకు పెరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో ఇప్పటికే 3 ప్రాసెసింగ్ మిల్లులు, మరో 7 నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. 2026?27లో అదనంగా 85 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని లక్ష్యంగా నిర్దేశిరచుకున్నట్లు తెలిపారు. రైతుల ఆదాయ వృద్ధి ప్లస్ గ్రావిణ ఉపాధి పెంపు లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

# గురుకులాల్లో సీట్ల భర్తీకి భారీ స్పందన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే29:

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో 2026‘27 విద్యా సంవత్సరానికి సంబంధించి సైనిక పాఠశాలలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, నాన్‘సీఓఈ మరియు ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను శుక్రవారం డా.బి . అర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విడుదల చేశారు. సందర్భంగా మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యను సామాజిక మార్పుకు ప్రధాన సాధనంగా భావిస్తూ పేద, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను పూర్తిగా ఉచితంగా అందించేందుకు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చారిత్రాత్మక చర్యలు తీసుకుంటోందన్నారు. 2026‘27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 5న ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయగా, ఏప్రిల్ 6 నుంచి మే 25 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 45,357 దరఖాస్తులు అందగా, అందులో ఓఖఅ గ్రూప్‌కు 21,447, ఃతిఖఅ గ్రూప్‌కు 17,400, ఓఇఅ, అఇఅ, ఊఇఅ గ్రూపులకు కలిపి 6,510 దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల విద్యాసంస్థల్లో మొత్తం 19,740 సీట్లు అందుబాటులో ఉండగా, మే 15న 117 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 39,052 మంది విద్యార్థులు హాజరై 86.09 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు. ఫేజ్‘1 అడ్మిషన్లలోనే మొత్తం 18,401 సీట్లు భర్తీ కావడం గురుకులాలపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఇంకా 1,339 సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు.

# క్యూర్ పరిధిలో పేదలు సంతృప్తి చెందేలా ఇళ్ల డిజైన్

(మొదటి పేజీ తరువాయి)

క్యూర్ పరిధిలోని 24 నియోజక వర్గాల్లో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులతో సమగ్ర సవిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రూపొందించిన పలు నమనా డిజైన్లను పరిశీలించి పలు కీలక మార్పులు, సూచనలు చేశారు. రానున్న 40 నుండి 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. కేవలం ఇళ్లు కట్టడం మాత్రమే కాదు,భవిష్యత్ తరాలకు అనుకూలంగా ఉండే విధంగా డ్రైనేజీ వ్యవస్థ, పార్కింగ్, వాణిజ్య అవసరాలు, ప్రజల జీవనశైలిని దృష్టిలో పెట్టుకొని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైతే 10 అంతస్తుల వరకు భవనాలు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. Sల్, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్ వంటి విభాగాల పరిమాణాల రూపకల్పనలో వాస్తు అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పేద కుటుంబాలు సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి డిజైన్ ఉండాలన్నారు. పార్కింగ్‌తో పాటు షాపుల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక యనిట్‌గా తీసుకొని, ఆ నియోజకవర్గ ప్రజలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ ఉపాధి, జీవన విధానాలకు దూరం కాకుండా నివాసాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించిన అనంతరం తుది డిజైన్లను ఖరారు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించేలా రోజువారీ కార్యాచరణ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భద్రత కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచే అర్బన్ హౌసింగ్ మోడల్‌ను తీసుకొస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై విచారణ

న్యూఢిల్లీ, మే29: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై అవిర్ అలీఖాన్, అజారుద్దీన్ దాఖలు చేసిన ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్లపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కేసు విచారణ జులై 22న చేపట్టనున్నట్టు ఇప్పటికే ప్రకటించామని ధర్మాసనం తెలిపింది. గత విచారణలో కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని అజారుద్దీన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. గతంలో గవర్నర్ తనపేరు సూచించి.. తర్వాత నిర్ణయం మార్చుకున్నారని అవిర్ ఖాన్ తెలిపారు. మంత్రివర్గ నిర్ణయం ప్రకారం జరిగిన దానికి గవర్నర్ ఏం చేస్తారని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. ఇరువురి అప్లికేషన్లను ప్రధాన కేసుతోనే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. రెండు అప్లికేషన్లపై ప్రతివాదులకు నోటీసులు జారీసిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ జులై 22కి వాయిదా వేసింది.

# ఎస్ఐఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలను ప్రచారం చేస్తున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా తనకు సమాచారం ఉందని తెలిపారు. సహజంగా ఎమ్మెల్యేలతోనే కార్యకర్తలకు పనులు ఉంటాయి కాబట్టి.. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికి వారు ఆసక్తి చూపట్లేదన్నారు. ఆయా ఎమ్మెల్యేలు ఈ తీరు మార్చుకోవాలని, ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు సోషల్ మీడియాలో కార్యకర్తలతో విస్తృతంగా ప్రచారం చేయించాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలకు సోషల్ మీడియాను ఎలా వినియోగించుకోవాలో శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాలు(పీఏసీ), సలహా కమిటీల ఉమ్మడి సమావేశంలో పార్టీ సోషల్ మీడియా ఎన్నికల ముందు పని చేసినట్లుగా అధికారంలోకి వచ్చాక పనిచేయట్లేదంటూ పలువురు సభ్యులు ఫిర్యాదు చేయగా ముఖ్యమంత్రి స్పందిస్తూ ఎమ్మెల్యేలకు చురకలు అంటించారు. ఎన్నికల కమిషన్ జూన్ నెలలో తెలంగాణలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన కార్యాచరణపైన చర్చించేందుకు జరిగిన ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటుగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, రెండు కమిటీల సభ్యులు పాల్గొన్నారు. తొలుత ఎస్ఐఆర్‌తో పాటుగా పలు అంశాలపైన సభ్యులంతా తమ అభిప్రాయాలు వినిపించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారం పైన సంపూర్ణ అవగాహనను ప్రజాప్రతినిధులు పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గతంలో బూత్ ఎన్ రోలర్‌ల సాయంతో 90 రోజుల్లో 45 లక్షల డిజిటల్ మెంబర్‌షిప్ చేయించగలిగామని, ఎక్కువ సభ్యత్వం నమోదు చేయించిన వారికి రాహుల్‌గాంధీతో సన్మానం చేయించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదులో కీలక పాత్ర పోషించిన ఎన్‌రోలర్ల సేవలను ఎస్ఐఆర్ విషయంలోనూ తీసుకోవాలని సూచించారు. డిజిటల్ మెంబర్ షిప్ కోసం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇన్‌చార్జిని నియమించి నిరంతరం పర్యవేక్షించామని, ఎస్ఐఆర్ పర్యవేక్షణకూ అదే తరహాలో 119 నియోజకవర్గాలు, 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించాలని టీపీసీసీ చీఫ్‌కు సూచన చేశారు. ప్రతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తప్పనిసరిగా ఆయా నియోజకవర్గాలకు అందుబాటులో ఉండాల్సిందేనన్నారు. వారు సరిగా పనిచేస్తే అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగించకుండా చూడొచ్చునని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు నియోజకవర్గాల వారీగా డ్యూటీలు వేసుకుని పని చేయాలని స్పష్టం చేశారు. వారానికి ఒకరోజు చొప్పున నెలలో నాలుగు రోజులు ప్రభుత్వ పనులకు సెలవు పెట్టి పార్టీ పనులపై వారు దృష్టి పెట్టాలని చెప్పారు. తనకూ ఒక నియోజకవర్గం కేటాయించాలని, తానూ నెలలో నాలుగు రోజులు పార్టీకి సమయం కేటాయిస్తానని అన్నారు. ఎస్ఐఆర్ పర్యవేక్షణ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడి సలహాలు, సూచనలు తీసుకోవాలని నేతలను కోరారు. ఊర్ల నుంచి వలసలు పోయిన వారి ఓట్లు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ పర్యవేక్షణలో పార్టీ నాయకులంతా సమన్వయంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. నాయకులు క్షేత్రస్థాయికి వెళితేనే కార్యకర్తలు బూత్ స్థాయికి వెళతారని చెప్పారు. నామినేటెడ్ పోస్టులను దాదాపుగా భర్తీ చేశామని, మిగిలిన వాటినీ చేసేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**హైదరాబాద్‌లో సన్నద్ధత పేలవంగా ఉంది**

ఎస్ఐఆర్‌కు సంబంధించి హైదరాబాద్ జిల్లాలో నాయకుల సన్నద్ధత చాలా పేలవంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని 15 నియోజకవర్గాల నాయకులతో ఒకేసారి సమావేశం పెడితే జరిగింది చూశామని, అలా కాకుండా 15 నియోజకవర్గాల్లోనూ ఈ అంశంపైసమావేశాలు పెట్టాలని ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచన చేశారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఎస్ఐఆర్ పైన మహిళా కాంగ్రెస్.. క్లస్టర్ల వారీగా సమావేశాలు నిర్వహించాలని సూచన చేశారు. మహేషకుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ పేరుతో బెంగాల్‌ను టార్గెట్ చేసిన బీజేపీ తర్వాత లక్ష్యంగా పంజాబ్, తెలంగాణ రాష్ట్రాలను ఎంచుకుందని అన్నారు. డీసీసీ అధ్యక్షులు స్థానిక నేతలతో సమన్వయం చేసుకుని బీఎల్‌వోల జాబితాలను పంపాలని కోరారు. శనివారం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ల చైర్మన్లకు టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ బాధ్యతలు కేటాయించనున్నారు. పార్టీ కోసం పదేళ్లు కష్టపడి నష్టపోయిన అనేక మంది కార్యకర్తలు అంత హ్యాపీగా లేరంటూ ఎంపీ రేణుకాచౌదరి, మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు వి.హన్మంతరావు, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ తదితరులు అభిప్రాయపడ్డారు. నష్టపోయిన కార్యకర్తలను ఆదుకోవాలని, త్వరితగతిన నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. మొదటి నుంచీ కాంగ్రెస్‌లో ఉన్న నాయకులకు పదవుల భర్తీలో అన్యాయం జరుగుతోందని, కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని రేణుకాచౌదరి అన్నారు.

# కొనుగోళ్లలో మాదే రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిలతో కలిసి సచివాలయంలో మంత్రి ఉత్తమ్ శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ధాన్యం, బియ్యం సేకరణ కోటా కేటాయింపుల విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. ఒకవైపు రాష్ట్రంలో వరి ఉత్పత్తి పెరుగుతుంటే.. కేంద్రం ఎఫ్‌సీఐ సేకరణ టార్గెట్‌ను ఏటా తగ్గిస్తోందని విమర్శించారు. బీజేపీ నేతలు కల్లాల చుట్టూ తిరిగేబదులు, ఢిల్లీకి వెళ్లి అదనపు కోటా తీసుకురావాలని సూచించారు. ధాన్యం సేకరణపై ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 8,575 సెంటర్లలో కొనుగోళ్లు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయని, చివరి ధాన్యం గింజను కొనుగోలుచేసేదాకా సెంటర్లను తెరిచే ఉంచుతామని తెలిపారు. రాష్ట్రంలో యాసంగిలో 141 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితే, 75 లక్షల టన్నులు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేసినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కేంద్రం కేవలం 52 లక్షల టన్నులకే అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 24 లక్షల టన్నులు కొనుగోలు చేస్తోందని వివరించారు. 13,000 వాహనాల్లో ధాన్యం మిల్లులకు తరలిస్తున్నారని, 2 లక్షల మంది సిబ్బంది అందుకోసం పనిచేస్తున్నారని వివరించారు. 2,008 రైస్‌మిల్లులు, 20.86 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదీనాటికి రూ.11,050 కోట్లు రైతులకు చెల్లించినట్లు చెప్పారు. తడిసిన ధాన్యాన్ని కూడా కనీస మద్దతు ధర(ఎమ్మెస్పీ)కేకొంటామని అన్నారు. 60 లక్షల టన్నుల్లో 10 వేల టన్నులు తడిస్తే బాయిల్డు మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు. ఇసుక, సిమెంటు లారీలను కూడా ధాన్యం రవాణాకు మళ్లించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. గత పాలకులు పదేళ్లలో ఏటా సగటున రూ.15 వేల కోట్ల ఎమ్మెస్పీ చెల్లిస్తే... తాము ఏడాదికి రూ.49 వేల కోట్లు చెల్లిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం విధించిన టార్గెట్‌లో 50– 60 శాతమే కొనేవారని విమర్శించారు.

**ప్రజలు అసహ్యించుకునేలా బీజేపీ తీరు: తుమ్మల**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఇంగిత జ్ఞానంలేకుండా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మండిపడ్డారు. వాస్తవాలు వక్రీకరించి, ప్రజలు అసహ్యించుకునేలా బీజేపీ వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. పంజాబ్, హరియాణా తదితర రాష్ట్రాల్లో పండిన పంటనంతా కేంద్రం కొనుగోలు చేస్తూ.. తెలంగాణ రైతులకు మాత్రం ద్రోహం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో మిగిలిన కోటి టన్నుల ధాన్యం ఎవరు కొంటారని ప్రశ్నించారు. మక్కలు క్వింటాలుకు కేంద్రం రూ.2,400 ఎమ్మెస్పీ ప్రకటించి వదిలేస్తే రైతులు రూ.1,400 – 1,500లకే అమ్ముకోవాల్సి వస్తోందని అన్నారు. కేంద్రం ఎమ్మెస్పీ ప్రకటించి చేతులెత్తేస్తే ఎవరు కొనాలని తుమ్మల నిలదీశారు. 11 లక్షల టన్నుల యూరియా కావాలని 3 నెలలుగా కోరుతుంటే.. 10 లక్షల టన్నులు ఇస్తామని చెప్పి, 5 లక్షల టన్నులు కూడా పంపలేదని విమర్శించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. తమ సమావేశాలకు రైతులు రాకపోవటంతో బీఆర్ఎస్ నేతలు మిలిటెంట్ తరహా పోరాటాలకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పెట్రోలు, డీజిల్ ధరల పెరుగుదల నుంచి ప్రజల దృష్టిని మళ్లించటానికే బీజేపీ రైతుగోస యాత్ర చేపట్టిందని విమర్శించారు. వానాకాలం సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడితే.. అందుకు కేంద్రమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# కాటేసిన కల్తీ మద్యం!

పుణె, మే29: మరోమారు కల్తీ మద్యం కాటేసింది. మహారాష్ట్రలోని పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం చోటుచేసుకుంది. పుణె, పింప్రి‘చించ్వాడ్ జంట నగరాల్లో ఇప్పటివరకు 14మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. లోకల్ మద్యం సేవించిన అనంతరం బాధితులు ఒక్కసారిగా వాంతులు, కంటిచూపు మందగించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలతో కుప్పకూలినట్లు సమాచారం. వెంటనే వారిని సవిప ఆస్పత్రులకు తరలించినప్పటికీ పలువురు చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఘటనపై స్పందించిన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కల్తీ మద్యం తయారీ, విక్రయాల్లో పాల్గొన్నవారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అధికారికంగా అరెస్ట్ చేసినట్లు పింప్రి ఏసీపీ సచిన్ హిరే వెల్లడించారు. వీరిద్దరూ మద్యం సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# యుపిపిఎస్‌సిని చూసి నేర్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కూడా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జూన్ 21న మరోసారి నిర్వహించే నీట్‘యజీ పరీక్ష కోసం కొత్త యంత్రాంగాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిస్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా వేసింది. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై(ఎన్‌టీఏ) పలు ప్రశ్నలు సంధించింది. ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైందని ప్రశ్నించింది. యపీఎస్‌సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగుచూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యపీఎస్‌సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సూచించింది. నీట్ వ్యవస్థ ప్రక్షాళనకు కేంద్రం ఏర్పాటు చేసిన హైలెవెల్ కమిటీ చైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డా. రాధాకృష్ణన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఏ, డా. రాధాకృష్ణన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేంద్రం తన ఎఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం అదనపు గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా న్యాయమర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ పేపర్ లీక్‌కు ఆస్కారం కల్పించిన పరిస్థితులు ఏమిటని డా. రాధాకృష్ణన్‌ను కోర్టు ప్రశ్నించారు. గతంలో అనేక రక్షణలను ఏర్పాటు చేసినా పేపర్ లీక్ ఎలా అయ్యిందని అన్నారు. ఇందుకు డా. రాధాకృష్ణన్ బదులిస్తూ పేపర్ సెట్టింగ్ ప్రక్రియలో సమస్య ఉందని అన్నారు. ప్రస్తుతం ఆ లోపాలను సరిదిద్ది వ్యవస్థను మరింత బలోపేతం చేశామని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా గతంలో మొత్తం 101 సూచనలు చేశామని చెప్పారు. వాటిల్లో 60 తాత్కాలిక సూచనలను 2025‘26 పరీక్ష కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు చెప్పారు. ఇతర మార్గదర్శకాలు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అమలవుతాయని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని ధీమా వ్యక్తం చేశారు. సంస్కరణలే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం సంస్కరణలతో పరిస్థితి చక్కబడదని కోర్టు వ్యాఖ్యానించింది. తప్పు జరిగినప్పుడు బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని పేర్కొంది. బాధ్యత ఎవరు తీసుకుంటారనేది తేల్చకుండా ఎన్ని కమిటీలు, విటింగ్‌లు ఏర్పాటు చేసిన ఫలితం ఉండదని వ్యాఖ్యానించింది. ఇక ఈ అంశంపై సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ పేపర్ లీక్‌పై విచారణ జరుగుతోందని అన్నారు. జూన్ 21 నాటి పరీక్ష నిర్వహణ కోసం కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. ప్రధాని స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షిస్తున్నారని కోర్టుకు తెలిపారు.

## నీట్ పేపర్ లీకేజీ దోషులను వదలం

న్యూఢిల్లీ, మే29: నీట్ యజీ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నీట్ యజీ ఎగ్జామ్‌లో అవకతవకలు జరిగాయని.. ప్రశ్నపత్రం నిజంగానే లీక్ అయిందని అంగీకరించారు. పేపర్ లీక్‌లో ప్రమేయం ఉన్న వారెవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించిన అన్ని కేసులను ఫాస్ట్‘ట్రాక్ కోర్టులలో విచారిస్తామని.. తద్వారా నిందితులకు త్వరితగతిన కఠిన శిక్ష పడేలా చూస్తామని పేర్కొన్నారు.నీట్ యజీ పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఫెయిల్ అయ్యిందన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఓ నేషనల్ విడియా టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..నీట్ యజీ పేపర్ లీక్ అయిందని అంగీకరిస్తున్నాను. ఎన్‌టీఏ విఫలమైంది. ఈ విషయాన్ని నేను ఒప్పుకుంటున్నానని పేర్కొన్నారు. వైద్య ప్రవేశ పరీక్ష సమగ్రతను దెబ్బ తీస్తున్న విద్యా మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడానికి మోడీ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. పేపర్ లీకేజీలో పాలుపంచుకున్న వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హావి ఇచ్చారు. సీబీఎసఈ 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో నెలకొన్న గందరగోళంపైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించారు. సీబీఎసఈ మల్యాంకన వ్యవస్థలో ఓఎసఎంకు సంబంధించిన సాంకేతిక సమస్యలతో సహా పలు సమస్యలు ఉన్నాయని అంగీకరించిన ఆయన.. వాటిని ప్రస్తుతం ఐఐటీ నిపుణుల సహాయంతో పరిష్కరిస్తున్నారని తెలిపారు. సీబీఎసఈ ఉపయోగించే పేమెంట్ గేట్‌వే విదేశీ హ్యాకర్ల నుంచి జరిగిన సైబర్‌దాడికి గురైందని హాట్ కామెంట్స్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, వ్యవస్థను బలోపేతం చేయడంలో సీబీఐ సైబర్ బృందం సీబీఎసఈకి సహకరిస్తోందని తెలిపారు.11 లక్షలకు పైగా విద్యార్థులు ఇప్పటికే తమ జవాబు పత్రాల కాపీలను పొందగా.. నాలుగు లక్షలకు పైగా అభ్యర్థులు పునఃమల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తామని.. ప్రక్రియను మెరుగుపరచడానికి అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హావి ఇచ్చారు.



# పిసిసి చీఫ్‌ను కలిసిన సికింద్రాబాద్ డీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ సింధుజ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 29:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను శుక్రవారం గాంధీ భవన్‌లో సికింద్రాబాద్ డీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ సింధుజ, టీపీసీసీ డాక్టర్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ డాక్టర్ సెల్ మెడికల్ అండ్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం. రాజీవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు వైద్య విభాగ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డాక్టర్స్ సెల్ తరపున చేపట్టాల్సిన కార్యక్రమాలు, వైద్య రంగానికి సంబంధించిన ప్రజా సమస్యలు, సేవా కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సికింద్రాబాద్ జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ సింధుజ తెలిపారు. ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు వెల్లడించారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం కీలక పాత్ర పోషించాలని మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షించారు. వైద్య వర్గాలు సమిష్టిగా పనిచేస్తే కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వైద్యుల సేవలు ఎంతో అవసరమని పేర్కొంటూ, పార్టీ ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాలను మరింత చురుకుగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ సింధుజ, డాక్టర్ కార్తీక్ దంపతులు తమకు లభించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజా సేవే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని తెలిపారు. పార్టీ బలోపేతానికి వైద్య వర్గాలను మరింత సమీకరించి, సేవా కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డాక్టర్స్ సెల్ ప్రతినిధులు, మెడికల్ అండ్ హెల్త్ విభాగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రహీం అకాల మృతి సిపిఎంకి తీరని లోటు

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

చౌటుప్పల్, (వార్త వేదికసూర్య)-మే29:

మున్సిపాలిటీ 9వ వార్డు సహాయ కార్యదర్శి, ఆవాజ్ కమిటీ మండల అధ్యక్షులు ఎండి రహీం అకాల మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా రహీం మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు ఆయన అకాల మృతి పట్ల కుటుంబానికి సానుభూతి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎం. ఏ. ఇక్బాల్, దుర్గ కాశీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్కే. ఇమాంపాశ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాశ అవాజ్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆ ర్టీ వో పాషా, సిపిఎం నాయకులు బండారు నరసింహ, దండా అరుణ్ కుమార్, గుణముని ఐలయ్య ,భావనలపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, కందగట్ల ఆనంద్, యాట బాలరాజు, ఎండి ఇబ్రూ, నరేష్, బలరాం రెడ్డి, నెల్లికట్టు నరసింహ, గుణముని రాములు, పాల్గొనడం జరిగింది.

# 'క్యూర్' పరిధిలో అఫర్డబుల్ ప్లాట్ల నిర్మాణం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే29:

'క్యూర్' పరిధిలో అఫర్డబుల్ ప్లాట్ల నిర్మాణానికి గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎలఐజీ, ఎంఐజీ ఎ'లాట్లు నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దిగువ, మధ్య తరగతి కోసం లక్ష ప్లాట్లు నిర్మించనుండగా.. పైలట్ ప్రాజెక్టు కింద 12 వేల ప్లాట్ల నిర్మాణానికి హౌసింగ్ బోర్డుకు అనుమతి ఇచ్చారు. ఎలఐజీ ప్లాట్లకు భూమి యడీఎస్, రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనున్నారు.

# థాయ్‌లాండ్ అంతర్జాతీయ టేక్వాండో ఛాంపియన్ షిప్‌కు భారత్ తరపున 19 మంది బృందం ప్రయాణం




**రాజేంద్రనగర్, మే 29 ( వార్త వేదిక సూర్య ) :**
థాయ్‌లాండ్‌లో మే 29 నుండి జూన్ 1 వరకు నిర్వహించనున్న అంతర్జాతీయ టేక్వాండో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి భారతదేశం తరపున 19 మంది సభ్యులతో కూడిన బృందం సిద్ధమైంది. సోమస్‌ఫిట్ వ్యవస్థాపకుడు, అంత ర్జాతీయ రెఫరీ మరియు కోచ్ విజయ్ కుమార్ సోమా మార్గదర్శకత్వంలో ఈ జట్టు పోటీల్లో తమ ప్రతిభను చాటనుంది. ఈ బృందంలో రాణి సమర విధాత్రి సీపీ దేవి పల్లె, రభ్య వర్మ, కరెన్ శామ్యూల్ వర్గీస్, నైషా పర్మార్, రియా సాయి సపూర్, వృతి గాడ్బోలే, ఐరా అలీనా అహ్మద్, రియా మిలింద్ మహాజన్, హన్సిక చకిలం, రుహాన్ పర్మార్, ఆరుష్ రెడ్డి నోముల బద్దం, ఆహిల్ అయాన్ అహ్మద్, దర్శ్ పరాఖ్, జతన్ షా, మోహిత్ సాయి పిచికా, వీర్ దేవరకొండ, రోనిట్ విలియమ్స్, కబీర్ దుంబరే, శ్రీయాన్ చకిలంలు సభ్యులుగా ఉన్నారు. మాస్టర్ విశాల్ పర్మార్ నాయకత్వంలో జట్టు మొత్తం స్పారింగ్, పూమ్సే, స్పీడ్ కిక్, స్పీడ్ పంచ్ మరియు వర్చువల్ టేక్వాండో విభాగాల్లో తమ నైపుణ్యాలను ప్రదర్శించనుంది. మొత్తం 83 ఈవెంట్ విభాగాల్లో పోటీ పడనున్న ఈ బృందం అంతర్జాతీయ స్థాయిలో భారత టేక్వాండో ప్రతిభను చాటేందుకు సిద్ధమైందని నిర్వాహకులు తెలిపారు. థాయ్‌లాండ్‌లో జరిగే ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో భారత జట్టు విజయవంతం కావాలని హెడ్ కోచ్ విజయ్ కుమార్ సోమా, కోచ్ మాస్టర్ రాజు రాజపురం, నిర్వాహకులు, మద్దతుదారులు మరియు శ్రేయోభిలాషులు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## తాగునీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడుతున్న ప్రశాంత్ కాలనీ వాసులు

**రాజేంద్రనగర్, మే 29 (వార్త వేదిక సూర్య ) :**



శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. కాలనీలోని బోరు బావుల్లో నీరు పూర్తిగా ఎండి పోవడంతో పాటు, మున్సిపల్ తాగునీటి సరఫరా కూడా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో కాలనీకి చెందిన ప్రభాకర్ అనే వ్యక్తి ట్యాంకర్ ద్వారా నీటిని కొనుగోలు చేసి కుటుంబ అవసరాలు తీర్చు కుంటున్నారు. రోజువారీ అవసరాల కోసం అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రశాంత్ కాలనీలో మంచినీటి పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి నెలలు గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆరో పిస్తున్నారు. లీకేజీ కారణంగా పెద్ద మొత్తంలో నీరు వృథా అవుతుండగా, మరోవైపు ప్రజలకు సరైన నీటి సరఫరా అందక పోవడం పరిస్థితిని మరింత దారుణంగా మార్చింది. తక్షణమే పైపులైన్ లీకేజీలను మరమ్మతు చేసి, కాలనీకి నిరంతర తాగునీటి సరఫరా కల్పించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## భూమిలేని ఉపాధి కూలీలకు నెలకు 12000 ఇవ్వాలి

**దేవరకొండ మే 29 ( వార్తా వేదిక సూర్య ):-**



కొండమల్లేపల్లి మండలంలో భూమిలేని ఉపాధి కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొండ మల్లేపల్లి మండలం చెన్నంనేనిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశంలో కూలీల సమస్యలు అడిగి తెలుసుకున కంబాలపల్లి ఆనంద్ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కూలీలకు నెలకు 12000 ఇస్తామని చెప్పి ఇప్పటికి అమలు చేయలేదని అర్హత ఉన్న కుటుంబాలకు నెలకు 12000 చొప్పున చెల్లించాలని 50 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 5000 చొప్పున పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ పని ప్రదేశంలో మౌలిక వసతులు ఫారలు గడ్డపారలు ఇతర మాలిక వసతులు కల్పించి కొత్త చట్టం ద్వారా రెండు పూటల ఫోటో విధానాన్ని రద్దు చేయాలని చేసిన పనులకు వారం వారం బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకొని పెరుగుతున్న ధరల అనుకూలంగా రోజు కూలి 800 రూపాయలు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏ మల్లయ్య ఎస్ సీనయ్య కమిటీ సభ్యులు మమత బీ సీనయ్య పి విజయ్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సిహెచ్ సీనయ్య పాల్గొన్నారు

## నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్ కంకణాల వెంకట్ రెడ్డి కేతావత్ భిల్యానాయక్

**దేవరకొండ మే 29 (వార్తలు వేదిక సూర్య):-**



చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన నక్కనమోని ప్రేమలత,పరమేష్ గారి చిన్నారులు నవ్యశ్రీ, విఘ్నేష్ ల నూతన పట్టు వస్త్రాలంకలణ కార్యక్రమం మదునాపురం గేట్ సమీపంలో గల మోగుతాల యాదయ్య గార్డెన్ లో జరుగగా అట్టి కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో చింతపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రవీణ వెంకట్ రెడ్డి నాదిరి రమెష్,కేతావత్ శ్రీను నాయక్,మర్ల వెంకటయ్య,దెంది వెంకట్ రెడ్డి,ఆరకంటి మురళి , నర్సింహ,శశిదర్ రెడ్డి, మహేష్ , నిరంజన్ గౌడ్,మోగుతాల శంకర్, జైపాల్ నాయక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు

# నగర విస్తరణకు తగ్గట్టుగా నీటి మౌలిక వసతులు పెంచాలి

**'ది సిటిజన్స్ కౌన్సిల్' డిమాండ్**

**- కోర్ అర్బన్ రీజియన్‌లో తీవ్రమవుతున్న నీటి ఎద్దడి**

**- రూ. కోట్ల ప్రజాధనంతో నిర్మించిన రిజర్వాయర్లను 100% వినియోగంలోకి తేవాలి**

**- చెరువులు, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలి: సీతారాం ధూళిపాల**



**రాజేంద్రనగర్, మే 29 ( వార్త వేదిక సూర్య ) :**
హైదరాబాద్ మహానగర పరిధిలోని విస్తరించిన కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్ )లో రోజురోజుకు నీటి సంక్షోభం తీవ్రరూపం దాల్చుతోందని 'ది సిటిజన్స్ కౌన్సిల్' ఆందోళన వ్యక్తం చేసింది. పాతబడిన నీటి సరఫరా వ్యవస్థలను ఆధునీకరించడంతో పాటు, చెరువులు, జలాశయాల ఆక్రమణలపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి కఠిన చర్యలు చేపట్టాలని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సీతారాం ధూలిపాల డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. నగరం వేగంగా విస్తరి స్తున్నప్పటికీ, దానికి అనుగుణంగా నీటి వనరులు, సరఫరా పంపిణీ వ్యవస్థల అభివృద్ధి జరగకపోవడం శోచనీయమన్నారు. పైప్‌లైన్ లీకేజీలు, నీటి నష్టాలు, లో-ప్రెషర్ సరఫరా మరియు తరచూ అంతరాయాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీతారాం పేర్కొన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు, పైప్‌లైన్లను 100 శాతం పూర్తిస్థాయి సామర్థ్యంతో వినియోగంలోకి తీసుకురావాలని, నిరుపయోగంగా ఉంచడం సరికాదని అధికారులను హెచ్చరించారు. పెరిగిన క్యూర్ ప్రాంత అవసరాలకు అనుగుణంగా హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి (జలమండలి)లో సిబ్బంది సంఖ్యను తక్షణమే పెంచాలని కోరారు. క్షేత్రస్థాయి సిబ్బందిని స్థానిక పరిధుల్లోనే నియమించడం ద్వారా ప్రజల తాగునీటి సమస్యలను వేగంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చెరువులు, కుంటలు, వాగుల బఫర్ జోన్లలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు భూగర్భ జలాల పునరుత్పత్తిని దెబ్బతీస్తున్నాయని, ఇది భవిష్యత్తులో మరింత తీవ్రమైన కరవుకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జలాశయాల పరిధిలో కొత్త నివాస నిర్మాణాలకు అనుమతులు తక్షణమే నిలిపి వేయాలన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం స్వచ్ఛమైన తాగునీరు పొందడం పౌరుల జీవించే హక్కులో భాగమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత నీటి మౌలిక వసతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక ఆర్థిక సహాయం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని సీతారాం ధూలిపాల సూచించారు.

# పదవ, ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం



**దేవరకొండ మే 29 (వార్త వేదిక సూర్య ):-**
దేవరకొండ నియోజకవర్గం లోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన పదవ, ఇంటర్మీడియట్ తరగతులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ డి ఎస్పి శ్రీనివాస్ రావు విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించిన వారిని బీసీ సంఘం వారు సన్మానం చేయడం చాలా సంతోషదాయకమని ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో ఎన్నో చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో లక్ష్యాన్ని పెట్టుకొని చదివి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో పేరు ,గౌరవం సంపాదించుకోవాలని అన్నారు. దీంతోపాటు లక్ష్యం దిశగా ప్రయాణిస్తూ చాలామంది సమాజానికి సేవ చేస్తూ జీవితాన్ని అంకితం చేసుకోవాలని అన్నారు మరియు ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాతృనాయక్,కొండ్ర శ్రీశైలం యాదవ్, ఏకుల రాజారావు, రెడ్డి కోటేశ్వరరావు,ఎండి రంజాన్ బెగ్, పున్న వెంకటేష్ నేత, నట్టువ సుధాకర్, గరిడి విజయభాస్కర్, పొన్నం బిక్షమయ్య, లౌడ్య భాష నాయక్ , ఏండి అబ్దుల్ కలాం,మెరుగు శ్రీను, వరికుప్పల శ్రీను , కుంభం బాలచందర్,మెరుగు పెద్దయ్య యాదవ్ ,పల్చా శ్రీనివాస్ గౌడ్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రిన్సిపల్స్ టీచర్స్ బీసీ సంఘాల, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నీటిని పొదుపుగా వాడుకోవాలి : సర్పంచ్ పసునూరి యుగేంధర్ రెడ్డి

**దేవరకొండ మే 27 ( వార్త వేదిక సూర్య ):-**
కొండమల్లేపల్లి పట్టణం 11వ వార్డులో కొత్త మోటర్ ఏర్పాటు చేసి నీటి సదుపాయం కల్పించడం జరిగింది. నీటిని పొదుపుగా వాడుకోవాలని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వస్కుల స్వప్న- శ్రీను, గంట మల్లేష్ మరియు వస్కుల శ్రీను,అనిమల్లా సురేష్, వస్కుల



వెంకటేష్, జగంటి నరేష్, తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ ఆధ్వర్యంలో పల్లెల్లో పల్లెను జెండా పండుగ..

**దేవరకొండ అసెంబ్లీ ఇన్చార్జి నేనావత్ శివనాయక్**

**దేవరకొండ మే 29 వార్త వేదిక సూర్య ):-**
తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పల్లె పల్లెన "జెండా పండుగ " కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో జెండా గద్దె నిర్మాణ పరిమిషన్ కోసం నల్లగొండ జిల్లా ఇంచార్జి విక్రాంత్ రెడ్డి, నల్లగొండ అబ్జర్వర్ దేవేందర్ రెడ్డి సమక్షంలో దేవరకొండ అసెంబ్లీ ఇంచార్జి నేనావత్ శివ నాయక్ మాట్లాడుతూ గా స్థానిక మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ అసెంబ్లీ ఇంచార్జి నేనావత్ శివ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు అక్షించిన స్వరాష్టం అన్ని విధాలా అభివృద్ధి దిశగా, పేదవాడి తలరాత మార్చే దిశగా, బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా నిలిచే కార్యక్రమలు చేపట్టి రాష్టంలో బిఆర్ఎస్ ని అధికారంలోకి తీసుకచ్చే బాధ్యత ఎంతఐనా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ అసెంబ్లీ అబ్జర్వర్ పల్లె నిషా ముఖ్యనాయకులు పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్య .పున్ని బాయ్ మహిళల నాయకురాల్లు పద్మ, భాగ్య, మరియు సురేష్ నాయక్, అనిల్ కుమార్, ప్రశాంత్, నరేష్, రవి, సంపత్ తదిర బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ అభినందనీయం సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

**దేవరకొండ మే 29 ( వార్త వేదిక సూర్య ):-**



వేసవిలో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. కెయంపి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో చేపట్టిన చలివేంద్రానికి జే బి క్రికెట్ టీం సహకారంతో శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ మండుతున్న వేసవిలో ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా జేబి క్రికెట్ టీం సభ్యులను, గంట గిరిని, పిల్లి కృష్ణ ను ఆయన సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, జేబీ క్రికెట్ టీం సభ్యులు ఏడుకొండలు, రాము, బత్తుల జగదీష్, రామాచారి, సుధాకర్, సందీప్,నరేందర్ చారి తదితరులు పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరూ భద్రత కోసం హెల్మెట్ ధరించాలి

### పోలీస్ శాఖ కళ బృందం చే అవగాహన

**గట్టుప్పల.మే29.వార్త వేదిక సూర్య:**

గట్టుప్పల మండల కేంద్రం లో పోలీసు స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీస్ శాఖ కళ బృందం చే డ్రగ్స్ మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్ధాల గురించి ప్రజలకు అవగాహన సదస్సు కల్పించారూ. ఈ సందర్భంగా ఎస్ఐ సంజీవ రెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నయని ప్రతి ఒక్కరు భద్రత కోసం వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం డ్రైవర్ల నిర్లక్ష్యం అతివేగం మద్యం తాగి వాహనం నడపడం మొబైల్ ఫోన్ వినియోగం రాంగ్ రూట్ లో అతివేగంతో ప్రయాణించడం వల్ల అనేక కుటుంబలు నష్టపోతున్నారని అన్నారు. తల్లితండ్రులు మైనర్ల కు వాహనాలు ఇవ్వకుడదని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని. డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్ఐ సంజీవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం వెంకటేశం, ఏ.ఎస్ఐ ముత్యం రెడ్డి ఉప సర్పంచ్ లు కమ్మం లక్ష్మయ్య, బొట్టు శివ, పోలీస్ సిబ్బంది రాజు సుదర్శన్, సత్యనారాయణ, జన్సీ, నందిని, తదితరులు పాల్గొన్నారు

## హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ఘనంగా ఏర్పాట్లు

### - ప్రముఖ ఆధ్యాత్మిక, సామాజిక నాయకుల హాజరు
### - మీడియా ప్రతినిధులకు నిర్వాహకుల ఆహ్వానం

**రాజేంద్రనగర్, మే 29 ( వార్త వేదిక సూర్య ) :**




రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ మధుబన్ కాలనీలో రామకృష్ణ విద్యాలయం ఎక్స్ రోడ్ వద్ద ఈ నెల 31వ తేదీన సాయంత్రం 5:30 గంటలకు నిర్వహించనున్న "హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి ఘన ఏర్పాట్లు చేస్తున్నట్లు హిందూ సమ్మేళనం కమిటీ సభ్యులు తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ, భారతీయ సాంస్కృతిక విలువల ప్రచారం, యువతలో జాతీయ భావన పెంపొందించడం మరియు సమాజ ఐక్యతను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్య శ్రీ శ్రీ శ్రీ దుర్గానందపురి స్వామీజీ, శ్రీమత్ అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ పీఠాధిపతులు హాజరై ఆశీర్వచనాలు అందించనున్నారు. అలాగే విశ్వహిందు మాస పత్రిక సంపాదకులు ఆచార్య కాసిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య ప్రసంగం చేయనున్నారు. మహిళా వక్త కాసుల మానస సమాజంలో మహిళల పాత్ర, భారతీయ సంస్కృతి పరిరక్షణపై ప్రత్యేకంగా ప్రసంగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇక రాష్ట్ర సేవా సమితి భాగ్యనగర్ విభాగ్ శరీరక్ ప్రముఖ్ మరియు ప్రముఖ న్యాయవాది కూడా ఈ కార్యక్రమానికి హాజరై యువతకు మార్గదర్శనం చేయనున్నట్లు తెలిపారు. హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, సేవా కార్యక్రమాల ప్రాధాన్యతపై వారు సందేశం ఇవ్వనున్నారని పేర్కొన్నారు. హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షులు బొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో యువతకు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, కుటుంబ విలువల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమ్మేళనం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం, సామాజిక బాధ్యత, జాతీయత భావన పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జాయింట్ సెక్రటరీలుగా ఎస్. ఉత్తమ్, కె. బాలస్వామి, రాజవర్ధన్ రెడ్డి, ఎస్. లక్ష్మణ్ సేవలందిస్తుండగా, జాయింట్ ట్రెజరర్‌గా దానోజు శ్రీ చైతన్య వ్యవహరిస్తున్నారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లుగా గంజి వెంకటేష్, కె. ఎల్లప్ప, సతీష్ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మీడియా కోఆర్డినేటర్లుగా ఎన్. నందకిషోర్, విజయ్ వ్యవహరిస్తుండగా, కల్చరల్ కోఆర్డినేటర్లుగా లక్ష్మి, గాయత్రి సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు. సలహాదారులుగా మసున వెంకటేష్, గోవింద్ రాజ్, సమల్ల యాదయ్య, ఎస్. మహిపాల్, ఎస్. పోశెట్టి, మొగిలి కృష్ణ, మార్గ నిర్దేశనంచేస్తున్నారు. పద్మశాలిపురం, మధుబన్, టీఎస్‌జీఓస్ కాలనీ, ఆదర్శ కాలనీ, భవ్యఋషి కాలనీ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హిందూ సమ్మేళనం కార్యక్రమం సమాజంలో ఐక్యత, సాంస్కృతిక చైతన్యం మరియు ధార్మిక విలువల పెంపొందింపుకు వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం



### ప్రతి ఒక్కరూ సమతుల పౌష్టికాహారం తీసుకోవాలి
### గ్రామీణ ప్రాంతంలో కరాటే శిక్షణ ఇవ్వడం అభినందనీయం.. దేవరకొండ డిఎస్పి శ్రీనివాస్ రావు



**దేవరకొండ మే 29 ( వార్త వేదిక సూర్య ):-**

జె కే ఎస్ ఏ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వాహకులు కొండ్రపల్లి సురేష్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు అన్నారు. కొండమల్లేపల్లి పట్టణంలోని నల్గొండ రోడ్డులో గౌతమీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బెల్టు టెస్టింగ్ కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కరాటే శిక్షణతో విద్యార్థులలో చక్కని నడవడిక ఆరోగ్యంతో పాటు లక్ష్యాన్ని చేరే దృఢ సంకల్పం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలని దీంతో రోగాల బారిన పడకుండా ఉంటామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నేర్చుకోవడం వలన చెడు వ్యసనాలకు విద్యార్థులు బానిసలు కాకుండా ఉంటారన్నారు. మారుమూల ప్రాంతమైన కొండమల్లేపల్లిలో కొండ్రపల్లి సురేష్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసి పిల్లలకు గత నాలుగు సంవత్సరాలుగా కరాటే శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించి ఇలాంటి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు టెస్టులు నిర్వహించి అర్హులైన వారికి బెల్టులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్, కరాటే బెల్ట్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, మాస్టర్ భగవాన్, మాస్టర్ ప్రశాంత్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఏరుకొండ రాము, సిపి పిల్లి మల్లేష్ యాదవ్, సౌమ్య, మాస్టర్ శ్రీనివాస్, మాస్టర్ శ్రీజ, జహిందర్, మల్లేష్, అజయ్, రమేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి రామకృష్ణ, బొడ్డుపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# మొదటి 1000 రోజులు -- బిడ్డ భవిష్యత్తుకు బలమైన పునాది



### - మైలర్‌దేవ్‌పల్లి సెక్టార్ దశర బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం

**రాజేంద్రనగర్, మే 29 ( వార్త వేదిక సూర్య ) :**




మైలర్‌దేవ్‌పల్లి సెక్టార్ పరిధిలోని దశర బస్తీ అంగన్ వాడీ కేంద్రంలో మొదటి 1000 రోజులు -- బిడ్డ జీవితానికి బలమైన పునాది అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భధారణ ప్రారంభం నుండి బిడ్డకు రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉన్న కాలాన్నే తొలి 1000 రోజులుగా పేర్కొంటారని, ఈ దశలో సరైన పోషణ, ప్రేమ, సంరక్షణ ఎంతో అవసరమని అధికారులు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం టీచర్ సుమిత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తొలి 1000 రోజుల్లో బిడ్డ మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని, శారీరక ఎదుగుదల బలపడుతుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ దశలో సరైన పోషకాహారం అందించడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాలు, ఎదుగుదల లోపాలు తగ్గుతాయని తెలిపారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవడంతో పాటు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అలాగే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. "ఆరోగ్యవంతమైన తల్లి--ఆరోగ్యవంతమైన బిడ్డకు పునాది" అని పేర్కొన్నారు. పుట్టిన తర్వాత తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలు బిడ్డకు పూర్తి పోషణతో పాటు రోగనిరోధక శక్తిని అందిస్తాయని వివరించారు. ఆరు నెలల తరువాత నుంచి రెండేళ్ల వరకు తల్లిపాలతో పాటు గుడ్లు, పప్పులు, కూరగాయలు, పండ్లు వంటి పోషకాహారం ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా పిల్లలకు ప్రేమతో కూడిన సంరక్షణ, ఆటల ద్వారా నేర్పించడం వల్ల మెదడు అభివృద్ధి మెరుగుపడి, చదువులో రాణించే అవకాశం పెరుగుతుందని తెలిపారు. సరైన పోషణ, ప్రేమ, సంరక్షణతో ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వకులదేవి, అనిత, సభిత, కే. అనిత, మాధవి, రత్న, రాజేశ్వరి, వెంకటేశ్వరమ్మ, సుజాత, భానుప్రియ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**రాజేంద్రనగర్, మే 29 ( వార్త వేదిక సూర్య ) :**





రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రగతి రిసార్ట్‌లో నిర్వహిస్తున్న ప్రశిక్షణా మహాభియాన్ రెండవ రోజు ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. కేంద్ర మంత్రి జి . కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్ . రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ముఖ్య నాయకులతో కలిసి పాల్గొని . అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు పార్టీ చరిత్ర, వికాసం, సిద్ధాంతాలు, కార్యకర్తల బాధ్యతలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా వివరణ ఇచ్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలతో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. భూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ, కార్యకర్తల కృషితో తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతోందని తెలిపారు. ఈ ప్రశిక్షణా మహాభియాన్ ద్వారా కార్యకర్తలకు పార్టీ విధానాలు, ప్రజా సమస్యలపై పోరాట దిశ, భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై స్పష్టమైన మార్గదర్శనం అందించబడిందన్నారు. కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## స్పిరిచువల్ ఇండియా మ్యాగజైన్‌కు 24 ఏళ్ల సేవా ప్రయాణం

**రాజేంద్రనగర్, మే 29 ( వార్త వేదిక సూర్య ) :**



పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పత్రీజీ మార్గదర్శకత్వంలో కొనసాగుతున్న పీఎస్ ఎస్ఎం మూవ్‌మెంట్‌లో భాగంగా స్పిరిచువల్ ఇండియా, స్పిరిచువల్ సైన్స్ ఇంగ్లీష్ మ్యాగజైన్ ప్రారంభించి 24 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బండ్లగూడ జాగిర్‌లోని అభినంద్ గ్రాండ్ హోటల్‌లో గురువారం ఘన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మాన్ని శ్రీ సృజన వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్వాంటమ్ లైఫ్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ న్యూటన్, శ్రీనివాస్, మహేశ్వర మహాపిరమిడ్ ట్రస్ట్ సభ్యులు శ్రీరాంగోపాల్, కూకట్‌పల్లి లక్ష్మి, డాక్టర్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

స్పిరిచువల్ ఇండియా, స్పిరిచువల్ సైన్స్ మ్యాగజైన్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆధ్యాత్మిక వేత్తలకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ప్రపంచ శాంతి, లోకకళ్యాణం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొం దించడంలో ఈ మ్యాగజైన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక విలువలను సమాజంలో విస్తరించేందుకు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు.

సంపుటి : 2 సంచిక: 10 వార్త వేదిక సూర్య హైదరాబాద్ శనివారం, మే 30, 2026



# తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో నూతన నియామకాలు

రాజేంద్రనగర్, మే 29 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో నూతన నియామక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మి నారాయణ గుప్తా చేతుల మీదుగా రాష్ట్ర మహాసభ కోశాధికారిగా రేణుగుంట్ల గణేష్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్‌గా అర్థం లక్ష్మయ్య గుప్తా నియామక పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులను అధ్యక్షులు అభినందించి, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి అంకితభావంతో సేవలు అందించాలని సూచించారు. మహాసభను మరింత బలోపేతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం రేణుగుంట్ల గణేష్ గుప్తా, అర్థం లక్ష్మయ్య గుప్తా మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సమాజ సేవకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోశాధికారి సోమ శ్రీనివాస్ గుప్తా, వనపర్తి బద్రీనాథ్ గుప్తా, సిరంగి బుచ్చయ్య గుప్తా, ఓరుగంటి మల్లేష్ గుప్తా, పెంటపాటి శ్రీనివాస్ గుప్తా, గుడిపల్లి రవికుమార్ గుప్తా తదితరులు పాల్గొని నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా రేణికుంట్ల గణేష్ గుప్తా నియామకం

రాజేంద్రనగర్, మే 29 ( వార్త వేదిక సూర్య ) :




రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రేణికుంట్ల గణేష్ గుప్తా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆయనకు హృదయపూర్వక అభినం దనలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఈ నియామకం జరగడం విశేషం. మహాసభ కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించిన గణేష్ గుప్తా సమాజ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా గణేష్ గుప్తా మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనా రాయణ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. ఆర్యవైశ్య సమాజ ఐక్యత, సంక్షేమం కోసం మరింత సేవ చేయడానికి కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.

# మాజీ మంత్రి గాదె కన్నుమూత

## చంద్రబాబు, రేవంత్, జగన్ సహా పలువురు ప్రముఖుల సంతాపం

హైదరాబాద్, మే 29 (వార్త వేదిక సూర్య):



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి గాదె వెంకట్‌రెడ్డి శుక్రవారం కన్నుమూశారు. గతకొద్ది రోజులుగా వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఏపీలోని ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండలం పావులూరు గ్రామంలో జన్మించిన గాదె వెంకట్‌రెడ్డి ఎల్‌ఎల్‌బీ పూర్తిచేసిన అనంతరం కాంగ్రెస్‌లో చేరారు.

నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మంత్రివర్గాల్లో మంత్రిగా పనిచేశారు. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో బాపట్ల నుంచి ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య మంత్రివర్గాల్లో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. 2016లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టీడీపీలో చేరారు.

ఆ తర్వాత వైసీపీలో చేరారు. ఆయన మృతికి సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి సంతాపం తెలిపారు.

# హైకోర్టులో 'హైడ్రా'కు మరోసారి ఎదురుదెబ్బ!




- నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారు?
- అధికారులపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం
- కోకాపేట విల్లా కూల్చివేతలపై 'స్టేటస్ కో' ఆదేశాలు
- హైడ్రా, జీహెచ్‌ఎంసీకి నోటీసులు జారీ

రాజేంద్రనగర్, మే 29 ( వార్త వేదిక సూర్య ) :

రాష్ట్రంలో ఆక్రమణల తొలగింపు ధ్యేయంగా దూసుకుపోతున్న హైడ్రా కు తెలంగాణ హైకోర్టులో మరోసారి చుక్కెదురైంది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, చట్టపరమైన నిబంధనలు పాటించకుండా కూల్చివేతలు చేపట్టడంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులో వివాదం పెండింగ్‌లో ఉండగా ఏకపక్షంగా ప్రహరీ గోడను ఎలా కూల్చుతారని అధికారులను ప్రశ్నించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట పరిధిలోని ప్రతిష్టాత్మక 'గోల్డ్‌ఫిష్ క్రేస్తా' విల్లా కాంపౌండ్ వాల్‌ను ఈ నెల 26వ తేదీన హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఈ చర్యను సవాల్ చేస్తూ విల్లా యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది.

దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. బాధిత విల్లా యజమాని తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపిస్తూ.. సదరు స్థలానికి సంబంధించిన వివాదం కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉందనే విషయాన్ని గుర్తుచేశారు. కనీసం ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండా అధికారులు అక్రమంగా, ఏకపక్షంగా ప్రహరీ గోడను కూల్చివేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.బాధితుల తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన హైకోర్టు.. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం సరికాదని స్పష్టం చేసింది. వివాదాస్పద స్థలంలో ప్రస్తుతానికి 'స్టేటస్ కో' (యథాతథ స్థితి) కొనసాగించాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైడ్రా కమిషనర్‌తో పాటు జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేస్తూ హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

# ఆదర్శ కాలనీలో హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రాల పంపిణీ





- హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

రాజేంద్రనగర్, మే 29 ( వార్త వేదిక సూర్య ) :

అత్తాపూర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మధుభన్ కాలనీ శ్రీ రామకృష్ణ హైస్కూల్ సర్కిల్ వద్ద ఈ నెల 31వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం ఆదర్శ కాలనీ వాసులకు ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మన సనాతన ధర్మం, భారతీయ సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని, వాటిని భావితరాలకు అందించడం ప్రతి హిందువు బాధ్యత అని పేర్కొన్నారు. యువత ధార్మిక చైతన్యంతో సమాజ సేవలో పాల్గొనాలని కోరారు.ప్రతి కుటుంబం నుండి కనీసం ఒక్కరు హాజరై ఈ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, హిందూత్వ స్ఫూర్తిని చాటి చెప్పాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో దొంత రాజు, సంగిశెట్టి లక్ష్మణ్, గంజి రాజు, వాడిగాచర్ల మల్లేష్, దశపతి రాజు, ఏర్వ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఎగిసిన బంగారం, వెండి ధరలు

న్యూఢిల్లీ, మే 29: గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు భారీగా పుంజుకున్నాయి. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.1,600 అందుకొని రూ.1.62 లక్షలకు చేరుకున్నది. గోల్డ్‌తోపాటు వెండి పరుగులు పెట్టింది. కిలో వెండి ఏకంగా రూ.5 వేలు అందుకొని రూ.2,74,700 పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ నెలకొనడం, అమెరికా-ఇరాన్ దేశాల మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉండటంతో ధరలు పుంజుకున్నాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది.

స్వల్పకాలంపాటు బంగారం ధరలు అనిశ్చితిలోనే కొనసాగనున్నాయని, ఆర్థిక మూలాలు గట్టిగా ఉండటంతో గోల్డ్, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం కూడా ఉన్నదని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర ఒక్క శాతం బలపడి 4,530.72 డాలర్లకు చేరుకోగా, వెండి 75.52 డాలర్ల వద్ద స్థిరంగా ఉన్నది.

# మహిళా పారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేటర్.. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్, మే 29 (వార్త వేదిక సూర్య):




స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులది గ్రామీణ నేపథ్యమైనప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో ఆలోచించాలని, మహిళలు ఉపాధి వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక పిలుపునిచ్చారు. మహిళల చేతుల్లో కేవలం బ్యాంక్‌పాస్ బుక్స్ మాత్రమే కాకుండా పరిశ్రమలు, వ్యాపారాలు ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.


మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక, సాంకేతిక, వ్యాపారపరమైన సహకారం అందించేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక ఇంక్యుబేటర్ కేంద్రాల వెబ్‌సైన్‌ను, బ్రోచర్‌ను సీతక్క బంజారాహిల్స్‌లోని కుమ్రం భీం ఆదివాసీ భవన్‌లో శుక్రవారం ప్రారంభించారు.


ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిట్స్ పిలానీ, టీహబ్ భాగస్వామ్యంతో రెండు ప్రత్యేక ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఇంక్యుబేటర్‌కు రూ.10.70 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు శిక్షణ, బ్రాండింగ్, మారెటింగ్, డిజిటల్ సపోర్ట్, ఫైనాన్షియల్ గైడెన్స్, బిజినెస్ మెంటరింగ్ వంటి సేవలు అందించనున్నట్టు చెప్పారు.

300 మంది మహిళా పారిశ్రామికవేత్తలను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు. గ్రామీణ వ్యాపారాలకు ప్రపంచ మారెట్ అవకాశాలు కల్పించడమే ఈ ఇంక్యుబేటర్ల లక్ష్యమని చెప్పారు. తెలంగాణలో ప్రస్తుతం 67 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలు ఉన్నారని, వారు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

# స్పష్టమైన విధి విధానాలు విడుదల చేసిన తర్వాతే హెల్త్ కార్డుల అమలు చేపట్టాలి

## టియుటిఎఫ్ అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి) ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న డిమాండ్





సికింద్రాబాద్, మే 29(వార్త వేదిక సూర్య)

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల కోసం అమలు చేయనున్న హెల్త్ కార్డుల పథకంపై ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తి స్థాయి విధి విధానాలు విడుదల చేయకపోవడం ఆందోళన కలిగించే విషయమని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి.యు.టి.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), ప్రధాన కార్యదర్శి లచ్చిమల్ల వెంకన్నలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు సంబంధించిన కీలక అంశంలో స్పష్టత లేకుండా హడావిడిగా అమలు దిశగా వెళ్లడం సరికాదన్నారు. హెల్త్ కార్డుల కోసం డేటా నమోదు ప్రక్రియకు ప్రభుత్వం గడువు విధించినప్పటికీ, స్కీమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పటికీ వెల్లడించలేదన్నారు. అందువల్ల డేటా ఎంట్రీ గడువును కనీసం జూన్ 30 వరకు పొడిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులు మరియు పెన్షనర్లలో అనేక సందేహాలు నెలకొన్నాయని తెలిపారు. హెల్త్ స్కీమ్ ద్వారా ఏఏ రోగాలకు చికిత్స అందిస్తారు, ఔట్ పేషెంట్(ఓపి) సేవలు ఉంటాయా?, లేదా?అత్యవసర చికిత్సల విధానం ఏమిటి, క్యాన్సర్, గుండె, కిడ్నీ, న్యూరో వంటి ఖరీదైన వ్యాధులకు పూర్తి స్థాయి క్యాష్‌లెస్ వైద్యం అందిస్తారా? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే ఈ పథకంలో భాగస్వామ్యం అయ్యే ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల జాబితాను జిల్లా వారీగా ప్రకటించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులకు సమీపంలో వైద్య సేవలు అందుబాటులో లేకపోతే ఈ పథకం ప్రయోజనం తగ్గిపోతుందని అన్నారు. ప్రతి నియోజకవర్గ స్థాయిలో నాణ్యమైన ఆసుపత్రులను ఎంపిక చేసి సేవలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. పూర్తి స్థాయి విధి విధానాలు వెల్లడించకముందే ఉద్యోగుల జీతం నుండి 1.5 శాతం కోత విధిస్తామని ప్రకటించడం సమంజసం కాదన్నారు. జీతం ఆధారంగా కాకుండా కుటుంబ సభ్యుల సంఖ్య ఆధారంగా ప్రీమియం నిర్ణయించడం మరింత న్యాయ సమ్మతమైన విధానమని అభిప్రాయపడ్డారు. భార్యాభర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే ఇద్దరి జీతాల నుంచీ కోత విధించకుండా ఒక కుటుంబానికి, ఒకే ప్రీమియం విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రతి సంవత్సరం డిపెండెంట్ల వివరాలు సవరించుకునే అవకాశం కల్పించాలని, కుటుంబ పరిస్థితుల మార్పులకు అనుగుణంగా సవరణలు చేసుకునే విధానం ఉండాలని సూచించారు. పెన్షనర్ల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక నిబంధనలు తీసుకురావాలని, వృద్ధులకు వైద్య సేవలు సులభంగా అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఆసుపత్రులు, అదనపు బిల్లులు వసూలు చేయకుండా కఠిన పర్యవేక్షణ ఉండాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 24 గంటల టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమైతే అన్ని ఉద్యోగ మరియు ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదింపులు జరిపి, అన్ని సందేహాలకు సమాధానాలు ఇచ్చి, పూర్తి స్థాయి విధి విధానాలు విడుదల చేసిన తర్వాత మాత్రమే హెల్త్ కార్డుల అమలు చేపట్టాలని రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా జూనియర్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మరియు సీనియర్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకే విధంగా బేసిక్ పేలో 1.5% ప్రీమియంను కట్ చేయడం సమంజసం కాదు. ఎందుకనగా సీనియర్ మరియు పెన్షనర్లకు డిపెండెన్స్ సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. ఎందుకనగా వారి పిల్లలు 25 సంవత్సరాలు దాటిన వాళ్ళు ఉంటారు. వీరిలో ఎక్కువగా భార్యా భర్తలు మాత్రమే ఉంటారు. కావున డిపెండెన్స్ సంఖ్య ఆధారంగా ప్రీమియం కటింగ్ చేయడము ఉత్తమమైన మార్గమని ప్రభుత్వానికి వారు ఇరువురు సూచించారు.

సంపుటి : 2 సంచిక: 10 వార్త వేదిక సూర్య
హైదరాబాద్
శనివారం, మే 30, 2026



# ఎత్తయిన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

**శంషాబాద్ రూరల్, మే 29 : వార్త వేదిక సూర్య**

శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయానికి చుట్టూ 20 కిలోమీటర్ల దూరం వరకు భవనాల ఎత్తు నిర్మాణానికి ఎయిర్‌పోర్టు అథారిటీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం శంషాబాద్ పట్టణంలో ఓ భవన నిర్మాణదారుడికి నోటీసులు అందజేశారు.

విమానాశ్రయానికి చుట్టూ 20 కిలోమీటర్ల దూరం వరకు భవన నిర్మాణం ఎత్తు నిర్మించేందుకు ఎయిర్‌పోర్టు అథారిటీ నుంచి అనుమతులు కచ్చితంగా తీసుకోవాలని చెప్పారు. ఇందుకోసం భవన నిర్మాణదారులు ఎయిర్‌పోర్టు అథారిటీ నుంచి ఎన్‌వోసీ కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 15 రోజుల్లో ఎన్‌వోసీ వస్తుందని ఎయిర్‌పోర్టు అధికారులు స్పష్టం చేశారు.

# డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా అండగా నిలిచింది కాంగ్రెస్సే.. ఉదయనిధి వ్యాఖ్యలకు కాంగ్రెస్ కౌంటర్..!




**చెన్నై :** తమిళనాడులో డీఎంకే వల్లే కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారని, ఆ పార్టీ విజయ్ సారథ్యంలోని టీవీకేతో చేతులు కలిపి తమకు వెన్నుపోటు పొడిచిందని ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తిప్పికొట్టింది. డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా తమ పార్టీ వెన్నంటే ఉందని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ ఆదివారం మీడియాతో అన్నారు.


'డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా కాంగ్రెస్ అండగా నిలిచింది. వాళ్లు మైనారిటీలో ఉన్నప్పుడు మేం బయటే వేచిచూశాం. ఉదయనిధి వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు' అని మాణిక్యం ఠాగూర్ అన్నారు. సెక్యులర్ అలయెన్స్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, డీఎంకే, అన్నాడీఎంకే మధ్య రాజకీయ పొత్తు కోసం బీజేపీ మధ్యవర్తిత్వానికి ప్రయత్నించడం కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకమని చెప్పారు. బీజేపీతో ఎలాంటి అవగాహనను కాంగ్రెస్ సహించే ప్రసక్తే లేదన్నారు.

బీజేపీ వరుస విజయాలకు కాంగ్రెస్సే కారణమంటూ ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత తిరునావుక్కరసు తప్పుపట్టారు. ఇప్పటివరకు కాంగ్రెస్ కూటమిలో డీఎంకే కూడా ఉన్నప్పుడు బీజేపీ విజయాలకు డీఎంకే కూడా కారణమవుతుందని అన్నారు. 'డీఎంకే మిత్రులు ఒక విషయం గ్రహించాలి. ఇప్పుడు ఎవరికి వారు తమ మార్గంలో వేర్వేరు పొత్తుల్లో కొనసాగుతున్నాం. పరుషపదజాలంతో విమర్శించుకునే బదులు మనమంతా కలిసి ప్రజల సంక్షేమం కోసం పనిచేద్దాం' అని సూచించారు.

# హైదరాబాద్‌లో దారుణం..

## సహజీవనం చేస్తున్న మహిళ నాలుక కోసిన ప్రియుడు

**హైదరాబాద్, వార్త వేదిక సూర్య**



హైదరాబాద్‌లో దారుణం జరిగింది. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సహజీవనం చేస్తున్న మహిళ నాలుకను ఓ వ్యక్తి కోశాడు.

వివరాల్లోకి వెళ్తే.. కుషాయిగూడకు చెందిన ఓ మహిళ (50) భర్త పదేళ్ల క్రితం చనిపోయాడు. ఆ తర్వాత నవీన్ అనే వ్యక్తి పరిచయం కావడంతో అతనితో సహజీవనం చేస్తోంది. కొంతకాలంగా వీరిద్దరి మధ్య ఘర్షణలు తలెత్తాయి. ఈ క్రమంలో ఈ నెల 22వ తేదీన అర్ధరాత్రి ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో కోపోద్రేక్తుడైన నవీన్.. చాకుతో మహిళ నాలుక కోసి పారిపోయాడు.సహజీవనం కౌన్సెలింగ్

ఇది గమనించి స్థానికులు బాధితురాలిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించారు. ప్రస్తుతం మహిళ కోలుకుంటోందది. కాగా, బాధితురాలి కుమార్తె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆకతాయిలకు సంస్కార్ కౌన్సెలింగ్




## మహిళలు, చిన్నారులకు అండగా షీ టీమ్స్ మల్కాజిగిరి సీపీ సుమతి

**మన్సూరాబాద్, మే 29: వార్త వేదిక సూర్య**

మహిళలు, యువతులను వేధింపులకు గురి చేస్తూ పట్టుబడిన వారు తమ తప్పును సరిదిద్దుకునేందుకు షీటీమ్స్ ఒక్క అవకాశం ఇస్తుందని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి అన్నారు. మహిళలు, యువతులను వేధింపులకు గురి చేస్తూ పట్టుబడిన ఆకతాయిలకు శుక్రవారం షీ టీమ్స్ ఆధ్వర్యంలో నాగోల్‌లోని పీఎంఆర్ గార్డెన్‌లో సంస్కార్ పేరుతో మెగా కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తప్పును సరిదిద్దుకునేందుకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మారకుండా తిరిగి మరోసారి అదే తప్పును పునరావృత్తం చేస్తే సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక్కసారి కేసు నమోదు అయితే భవిష్యత్తులో ఉద్యోగాలు లభించకపోవడంతో పాటు విదేశాల్లో చదువులకు వెళ్లే ఆస్కారం ఉండదన్నారు. పురుషులతో పాటు మహిళలు ప్రతి రంగంలోనూ రాణిస్తున్నా.. ఇప్పటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగడం శోచనీయమన్నారు.

ఈ సంవత్సరం జనవరి నుంచి మొదలుకుని మే 18 వరకు మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో షీటీమ్స్ 61 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి 760 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో 236 పెటీ కేసులు ఉన్నాయన్నారు. షీటీమ్స్‌కు పట్టుబడిన వారిలో 137 మంది మైనర్లు ఉండటం బాధాకరమన్నారు. షీ టీమ్స్ ఇప్పటి వరకు 406 విద్యాసంస్థలు, పలు ప్రజా ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 53 వేల మందికి పైగా ప్రజలకు మహిళల భద్రత, సైబర్ సేఫ్టీ, పోక్సో చట్టం, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

# రైతులకు న్యాయం చేయాలి



## బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

## కొహెడ ఫ్రూట్ మార్కెట్ భూముల విషయంలో బాధితులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని నారాయణరెడ్డికి వినతి

**రంగారెడ్డి, మే 29 (వార్త వేదిక సూర్య) :**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కొహెడ గ్రామంలో ప్రతిపాదిత ఫ్రూట్ మార్కెట్ నిర్మా ణం నేపథ్యంలో భూములు కోల్పోనున్న బాధిత రైతుల తరపున బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులతోపాటు కలెక్టర్‌ను కలిసిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..

గత ప్రభుత్వం బాటసింగారం పండ్ల మార్కెట్ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలాన్ని రేవంత్ సర్కార్ పక్కనబెట్టి ప్రస్తుతం సర్వేనంబర్ 167/1లో సుమారు 179 ఎకరాల స్థలాన్ని తీసుకుంటున్న సందర్భంగా.. ఆ భూములను తాతల కాలం నుంచి సాగు చేసుకుని జీవిస్తు న్న సుమారు 160 మంది రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. కొన్నేండ్లుగా సాగు చేసుకుంటున్న రైతుల జీవనోపాధిని దృష్టిలో ఉం చుకుని నష్టపరిహారాన్ని అందించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా వచ్చేనెల మూడో తేదీన పండ్ల మార్కెట్‌కు శం కుస్థాపన జరుగనున్నట్లు సమాచారం ఉన్నందున.. ఆ తేదీలోపే పేద రైతుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# లక్ష రూపాయల నగదు సంచిని ఎత్తుకెళ్లిన శునకం..!



**బిజ్నోం :** ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ జిల్లాలో విచిత్రమైన ఘటన ఒకటి వెలుగుచూసింది. ఓ వ్యాపారవేత్తకు చెందిన లక్ష రూపాయల నగదు ఉన్న సంచిని శునకం నోట కరచుకుని పారిపోయింది. సాధారణంగా దొంగలు డబ్బులు కొట్టేయడం చూస్తుంటాం. కానీ ఇలా ఓ కుక్క ఏకంగా లక్ష రూపాయల నగదును ఎత్తుకెళ్లడంతో స్థానికులు ముక్కున వేలేసుకున్నారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. ప్రస్తుతం ఆ కుక్క కోసం, అది ఎత్తుకెళ్లిన డబ్బుల సంచి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.వైరల్ వార్తలు

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిజ్నోర్ జిల్లాకు చెందిన ఓ వ్యాపారవేత్త బ్యాంకు నుంచి లక్ష రూపాయల నగదును విత్‌డ్రా చేసుకున్నాడు. ఆ డబ్బును భద్రంగా ఒక సంచిలో పెట్టుకుని తన బైక్‌పై బయల్దేరాడు. నమాజ్‌కు సమయం కావడంతో మార్గమధ్యంలో ఓ మసీదు వద్ద బైక్‌ను ఆపాడు. డబ్బుల సంచిని బైక్‌కే తగిలించి, మసీదు లోపలికి వెళ్లాడు. ఆ సమయంలో అక్కడే తిరుగుతున్న ఓ వీధి శునకం కన్ను ఆ సంచిపై పడింది. అందులో ఏదైనా తినే పదార్థం ఉందేమోనని భ్రమపడి క్షణాల వ్యవధిలో దానిని నోట కరచుకుని అక్కడి నుంచి వెళ్లిపోయింది.నగదు నిర్వహణ

నమాజ్ ముగించుకుని బయటకు వచ్చిన వ్యాపారవేత్తకు బైక్‌పై సంచి కనిపించకపోవడంతో ఒక్కసారిగా గుండె ఆగినంత పనైంది. ఎవరో దొంగలు తన డబ్బును కాజేశారని కంగారుపడుతూ వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మసీదు పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు.

ఆ విజువల్స్ చూసిన పోలీసులతోపాటు వ్యాపారవేత్త కూడా నోరెళ్లబెట్టారు. అక్కడ దొంగతనం చేసింది మనుషులు కాదని, ఓ వీధి కుక్క అని సీసీటీవీ ఫుటేజీ ద్వారా స్పష్టమైంది. ప్రస్తుతం ఈ సీసీటీవీ విజువల్స్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# మలేషియాలో గ్రాండ్‌గా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు

**మలేషియా :** మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. జూన్ 6న కౌలాలంపూర్‌లోని ప్రముఖ హీూ=ూణజు ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి మలేషియాతోపాటు వివిధ దేశాల నుంచి తెలంగాణ వాసులు, సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్నారు.

ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. కేటీఆర్ పాల్గొననున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లను నిర్వాహకులు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. ఈ వేడుకల ఏర్పాట్లను బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మహేష్ బిగాల పర్యవేక్షించారు. వేదిక వద్ద మౌలిక సదుపాయాలు, అతిథుల స్వాగత ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యాలు, భద్రతా చర్యలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆహార వసతులు తదితర అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన, గుర్తుండిపోయే అనుభవం కల్పించేందుకు బృంద సభ్యులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయనతో పాటు బీఆర్ఎస్ మలేషియా, మీూా ముఖ్య సభ్యులు టీ. మారుతి కుర్మ, తిరుపతి, సందీప్ గౌడ్, నరేందర్ రెడ్డి, అనిల్, జ్యోతి, మోనా, పూర్ణ చంద్రరావు, దీపిక తదితరులు సహా పలువురు బృంద సభ్యులు పాల్గొన్నారు. తుది ఏర్పాట్లపై మహేష్ బిగాల మార్గనిర్దేశం చేస్తూ, ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ పోరాట స్ఫూర్తి, రాష్ట్ర అభివృద్ధి ప్రయాణం, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబించే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ జానపద కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. తెలంగాణ సాధించిన అభివృద్ధి విజయాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించేందుకు ఈ వేడుకలు మంచి అవకాశంగా నిలుస్తాయని తెలిపారు.

భారతదేశం వెలుపల తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని అంత పెద్ద స్థాయిలో నిర్వహించడం ప్రవాస తెలంగాణ సమాజానికి గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

# యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు..

## ఇబ్బందులు పడ్డ వాహనదారులు



**యాదాద్రి :** శ్రీ లక్ష్మీనరసింహుడు వెలసిన యాదాద్రి కొండకు భక్తుల తాకిడి పెరిగింది. ఆదివారం సెలువు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా యాదాద్రి కొండపై పార్కింగ్ నిండి , వాహనదారులు కొండమీదికి వెళ్లడానికి ఇబ్బంది పడ్డారు.

కొండ కింద పార్క్ చేసి వెళ్దామన్నా సరిపడా బస్సులు లేక, నడుస్తూ వెళ్దామన్న ఇటు వైపు మెట్ల దారి లేకపోవడంతో భక్తులు నానా ఇక్కట్లు పడ్డారు. కనీసం సెలవు రోజుల్లో అయినా బస్సుల సంఖ్య పెంచరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వడదెబ్బకు గురై ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మహిళ మృతి

**కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మంద రాజు(49) అనే మహిళ వడదెబ్బకుమృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం కట్టెల కోసం వెళ్లి ఇంటికి వచ్చిన ఆమె ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురైంది. రాత్రి పరిస్థితి మరింత విషమించడంతో ఆదివారం ఉదయం 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భర్త భీమయ్య తెలిపాడు.



# దత్తప్పగూడెంబిబిముశిపట్ల రహదారిపై భాజపా నిరసన




**మోత్కూరు, మే 29 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని దత్తప్పగూడెం నుండి మోత్కూరు వరకు ఉన్న అసంపూర్తిగా ఉన్న రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ దత్తప్పగూడెంబి ముషిపట్ల రహదారిపై భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రహదారి పూర్తిగా దెబ్బ తినడంతో వాహనదారులు ప్రతి నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుంటి సతీష్, నరేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి దుస్తులు అందజేత



**మోత్కూరు, మే 29 ( వార్త వేదిక సూర్య),** మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యాలయ సిబ్బంది,కి యూనిఫామ్, పి పి ఈ కిట్లు పారిశుద్ధ్య పనిముట్లను శుక్రవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అందజేశారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మున్సిపల్ సిబ్బంది చక్కగా పనిచేస్తున్నానని కితాబిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సిబ్బందిని వేతనాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. మున్సిపల్ సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి నేరుగా తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మెన్ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలి

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఏఐఎస్ఎఫ్ వినతి**



**మోత్కూరు, మే 29 (వార్త వేదిక సూర్య ):** అద్దె భవనంలో నడుస్తున్న మోత్కూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ మాట్లాడుతూ గత పదేళ్లుగా ఇక్కడ గురుకుల పాఠశాల ఏర్పాటు చేశారని... ఈ పాఠశాల అద్దెకు నడుస్తుండడం వల్ల విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు ఉండటం లేదన్నారు. తాము ఇచ్చిన వినతిపై మంత్రి లక్ష్మణ్ సానుకూలంగా స్పందించినట్లు శాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గౌతమ్, జానీ మండల నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి



**మోత్కూరు, మే 29 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మండల కేంద్రంలో ప్రవేట్ పాఠశా లలో ఇష్టారాజంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జిట్ట గౌతమ్ అన్నారు. శుక్రవారం ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ .కి. జి. నుంచి పదవ తరగతి వరకు రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఇక్కడ ప్రవేట్ పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఫీజుల దోపిడీని ఈ విద్యా సంవత్సరం నుంచి తక్షణమే అరికట్టాలని ఎంఈఓ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు గౌతమ్ తెలిపారు.

# వలిగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ అక్షాంన్ష్ యాదవ్

**వలిగొండ:మే 29 (వార్తా వేదిక సూర్య) :**
యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) అక్షాంన్ష్ యాదవ్ శుక్రవారం వలిగొండ పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పనితీరు, సిబ్బంది క్రమశిక్షణ, మరియు అత్యవసర సమయాల్లో స్పందించే విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. స్టేషన్ లోని రిసెప్షన్ కౌంటర్, క్రైమ్ విభాగం, మరియు జనరల్ డైరీ (జి డి) నిర్వహణను ఎస్పీ నిశితంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్కు చెందిన పెట్రోల్ కార్లు మరియు బ్లూ కోల్ట్స్ (బిసి ) వాహనాల స్థితిగతులను, వాటి సంసిద్ధతను ఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు. వాహనాల్లోని సైరన్లు, కమ్యూనికేషన్ సెట్లు, మరియు జీపీఎస్ వ్యవస్థల పనితీరును అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. దర్యాప్తును వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా చార్జ్ షీట్లు దాఖలు చేయాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు. నేరాలు జరగడానికి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో బ్లూ కోల్ట్స్ మరియు పెట్రోల్ వాహనాలు నిరంతరం గస్తీ కాయాలి. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలి.

స్టేషన్కు వచ్చే బాధితులకు తక్షణమే సహాయం అందించాలి. అర్హత గల ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ఎలాంటి జాప్యం జరగకూడదు. శాంతిభద్రతల పరిరక్షణలో లేదా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు.



# 31న హైదరాబాదులో జరిగే ఉద్యమకారుల ప్రతినిధి సభను జయప్రదం చేయండి

**- జోగు అంజన్న**

**వలిగొండ: మే 29 (వార్తా వేదిక సూర్య ):** ఈనెల 31న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే ఉద్యమకారుల ఫోరం ప్రతినిధుల సభకు ఉద్యమకారులు అందరు హాజరై జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు ఉద్యమకారులను గుర్తించేందుకు కేకే కమిటీ వేయడం హర్షనీయమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేకే కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం కేకే కమిటీ ముఖ్య నాయకులు ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులతో భేటీలో పాల్గొని ఉద్యమకారుల ఫోరం నాయకుల సలహాలు సూచనలు స్వీకరిస్తారు. కావున ఉద్యమకారులందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, జిల్లా కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కదిరేణి స్వామి,మల్లం వెంకటేశం,బొడిగే సుదర్శన్,ఐటి పాముల పుష్పమ్మ, ఎక్కల దేవి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతలో పురుషుల పాత్ర అత్యంత కీలకం

**- తిమ్మాపురంలో 'నీడ్స్' సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు!**




**ఆలేరు నియోజకవర్గం/(వార్త వేదిక సూర్య):-** కుటుంబంలో మరియు సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేయడానికి, మహిళా సాధికారతను సాధించడానికి పురుషుల మద్దతు అత్యంత అవసరమని సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఏం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో బోస్కో సేవా కేంద్రం, ఔజూజూరాణ సౌజన్యంతో నీడ్స్" (మంచి పరిసరాల విద్య అభివృద్ధి సంస్థ) ఆధ్వర్యంలో "మహిళా సాధికారతలో పురుషుల పాత్ర" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమేనని, కుటుంబంలోనైనా, సమాజంలోనైనా ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ఎదిగేందుకు పురుషులు వెన్నంటి నిలవాలని కోరారు.అనంతరం తెలంగాణ కోఆర్డినేటర్ ఆర్కల శిరీష మాట్లాడుతూ.. లింగ సమానత్వం అనేది లింగ భేదాలను తొలగించడానికి ఉద్దేశించిందే తప్ప ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. సమాజంలో పురుషులు, కుటుంబ సభ్యులు పూర్తిగా సహకరించినట్లయితే మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించి దేశ ప్రగతిలో భాగస్వాములు అవుతారని ఆమె పేర్కొన్నారు.ఈ సామాజిక అవగాహన కార్యక్రమంలో కె. మధుసూదన్ రెడ్డి, కె. నరసయ్య, బొంత భిక్షపతి, సాయి రెడ్డి, బి. నవీన్, కె. నరసింహ, టి. సత్యనారాయణ రెడ్డి, మల్లయ్య, అశోక్, రామ్ రెడ్డి, నరసయ్య మరియు గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా బుక్ ఆఫ్ రికార్డు టాలెంట్ అచ్యువర్స్ అవార్డు అందుకున్న దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాసుకు సన్మానం

**ఎన్ ఎం ఎం యువసేన ఫౌండేషన్ చైర్మన్ నీరుడి మహేష్ ముదిరాజ్**

**వజ్రభారతి సీనియర్ రిపోర్టర్ జింక గణేష్**

**జిన్నారం మున్సిపల్, మే 29, (వార్త వేదిక సూర్య ):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలోని జిన్నారం గ్రామానికి చెందిన ప్రముఖ దళిత ఉద్యమ నాయకుడు, సీనియర్ పాత్రికేయుడు, దళిత రత్న డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్‌కు ఇటీవల యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా బుక్ ఆఫ్ రికార్డు "టాలెంట్ అచ్యువర్స్ అవార్డు" లభించిన సందర్భంగా స్థానిక యువజన సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం ఎం యువసేన ఫౌండేషన్ చైర్మన్ నీరుడి మహేష్ ముదిరాజ్, వజ్రభారతి పాత్రికేయుడు జింక గణేష్ ముదిరాజ్‌తో పాటు సంఘ సభ్యులు డా.ఏర్పుల శ్రీనివాస్ నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీరుడి మహేష్ ముదిరాజ్, జింక గణేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే డా.ఏర్పుల శ్రీనివాస్ సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయనకు ఇప్పటికే అంతర్జాతీయ అంబేద్కర్ సేవా పురస్కార్, అంతర్జాతీయ దళిత రత్న అవార్డు సహా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు లభించాయని పేర్కొన్నారు. అదేవిధంగా 7 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం జిన్నారం మున్సిపల్ ప్రజలకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక ఉద్యమాల ద్వారా అట్టడుగు స్థాయి ప్రజలకు సేవలందిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.జిన్నారం మున్సిపల్ కేంద్రానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో డా. ఏర్పుల శ్రీనివాస్ సేవలు అభినందనీయమని యువజన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



# ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సర్వసభ్య సమావేశం

**- ధాన్యాల కొనుగోళ్లు వేగవంతం చేయాలని చైర్‌పర్సన్ ఐనాలా చైతన్య మహేందర్ రెడ్డి ఆదేశం**

**ఆలేరు, మే 29 (వార్త వేధిక సూర్య ):-**
ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ హాల్‌లో శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ ఐనాలా చైతన్య మహేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని రైతాంగ సమస్యలు, మార్కెట్ యార్డ్ అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం సాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని చైర్‌పర్సన్ సూచించారు. అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ కమిటీ తరఫున పూర్తి సహకారం అందించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.గత సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు, మంజూరైన పనుల యొక్క ప్రస్తుత పురోగతి (గాతీశీస్త్రతీవంం) మరియు స్థితిగతులపై కమిటీ సభ్యులతో కలిసి కూలంకషంగా సమీక్షించారు.మార్కెట్ యార్డ్‌కు సంబంధించిన జమా ఖర్చుల వివరాల నివేదికను అధికారులు సభ ముందు ఉంచగా, వాటిపై క్షుణ్ణంగా చర్చించి ఆమోదించారు.యార్డ్ పరిధిలో చేపట్టాల్సిన ఇతర మౌలిక వసతులు, వివిధ అభివృద్ధి పనుల ప్రణాళికలపై సభ్యుల నుండి సలహాలు స్వీకరించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు మరియు మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# చాడ గ్రామ రేషన్ డీలర్ కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయం

**- అండగా నిలిచిన యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం**

**మోటకొండూరు, మే 29 (వార్త వేధిక సూర్య):-** విపత్కర పరిస్థితుల్లో ఉన్న తోటి డీలర్ కుటుంబానికి తామున్నామంటూ యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మానవత్వాన్ని చాటుకుంది. మోటకొండూరు మండలం చాడ గ్రామ రేషన్ డీలర్ ఏలూరు చంద్రకళ భర్త మల్లేష్ ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం బాధిత కుటుంబానికి సంఘం తరఫున 50,000 రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేష్ గారు మాట్లాడుతూ.. డీలర్ల కుటుంబాలకు ఎలాంటి కష్టం వచ్చినా సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ విపత్కర సమయంలో స్పందించి ఆర్థిక సహాయానికి ముందుకు వచ్చిన మోటకొండూరు మండల అధ్యక్ష, కార్యదర్శులకు, అలాగే ప్రతి ఒక్క రేషన్ డీలర్ కు జిల్లా అధ్యక్షుడు మరియు కార్యవర్గం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గంగాదేవి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, ఐతరాజు పార్వతి యాదయ్య, జిల్లా కోశాధికారి ఎడ్ల ఉమా దర్శన్ రెడ్డి, మోటకొండూరు మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎండి. మదర్, నారాయణపురం మండల అధ్యక్షులు దూడల భిక్షంగౌడ్, రెవెళ్ల సత్యనారాయణ మరియు మండల పరిధిలోని రేషన్ డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శనివారం, మే 30, 2026

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**మోత్కూరు, మే 29 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం అంగడివాడి కేంద్రాలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు క్రమం తప్పకుండా తీసుకోవాలని మోత్కూరు సిడిపిఓ నాజీ కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం అంగన్వాడి 1 కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని గర్భిణీలు, తల్లులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చిన తల్లులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు అనంతరం సూపర్వైజర్ జ్యోతమ్మ మాట్లాడుతూ కిశోర బాలికలు 1000 రోజుల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎం సునీత బి యాకలక్ష్మి, తల్లులు,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**- చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు**





**మోత్కూరు, మే 29 ( వార్త వేదిక సూర్య);** జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని,చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అర్హులైన చేనేత కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ బాస్కర్ రావు, జిల్లా చేనేత సంచాలకులు చేనేత జోలి శాఖ అధికారి ఏడీ శ్రీనివాసరావు లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి వృధాప్య పెంక్షన్ మంజూరు చేశారని తెలిపారు. గతంలో చేనేత సహకార సంఘాల సభ్యులకు నిరుపేద చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు ఉండేవని, నేడు రద్దు కావడంతో చేనేత కార్మికులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆసరా పెన్షన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకొనుటకు వయస్సుకు సంబంధించి ఆధార్ కార్డు ఐడి కార్డు ద్వారా నిర్ధారణ జరుగుతున్నప్పటికి చేనేత కార్మికులకు 50 సం రాలకే అర్హత కలిగి ఉన్నందున చేనేత గుర్తింపు కార్డు ఉంటేనే వర్తిస్తుందని అధికారులు చెప్పడంతో చేనేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చేనేత కార్మికులు అర్హత కలిగి జియోట్యాగ్ ఉన్న ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ పొందే విధంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, చెన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు నిధులు విడుదల చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వినతి



**మోత్కూరు, మే 29 ( వార్తా వేదిక సూర్య):** గత బారాస ప్రభుత్వ హాయంలో రెండో విడుదల దళిత అభివృద్ధి సంక్షేమానికి అప్పటి ప్రభుత్వం 10 లక్షల రూపాయలను మంజూరు చేసిందని, ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని దళిత బంధు లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు మోత్కూరు కు వచ్చిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు దళిత బంధు లబ్ధిదారులు వినతి పత్రాన్ని అందజే శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో దళిత బంధు రెండో విడత పథకం క్రింద ప్రతి లబ్ధిదారునికి బ్యాంకు ఖాతాలో 3 లక్షల రూపాయలను జమ చేసిందని, మోత్కూరు అడ్డగూడూరు మండలాలల్లో, 254 మంది ఉన్నారని పేర్కొన్నారు. 2023 నవంబర్ లో విడుదలైన ఈ డబ్బులను కలెక్టర్ కార్యాలయంలో రెండున్నరఏళ్ల నుంచి ఫ్రీజింగ్ లో పెట్టారని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తాను ఈ నిద్రను వెంటనే మంజూరు చేస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ తమకు హామీ ఇచ్చినట్లు లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో దళిత బంధు లబ్ధిదారులు డాక్టర్ బుషిపాక గణేష్ మాదిగ, కొంపల్లి అంజయ్య, చెడి పల్లి రఘుపతి, బాలేంల నరేందర్, బండి వెంకటేష్, కూరెళ్ళ రమేష్, బందెల శ్రీను, ముక్కెర్ల రమేష్, బోనాల మహేందర్, దాసరి నరేష్, కొంపల్లి ప్రశాంత్, కొంపల్లి రమేష్ పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రజా పాలనలో అమరుల వీరుల కుటుంబాలకు గుర్తింపు

**▸▸ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్**



**మోత్కూరు, మే 29 ( వార్త వేదిక సూర్య):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల కుటుంబాలకు, కవులకు కళాకారులను కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది లోనే గుర్తింపునిచ్చిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు . శుక్రవారం సాయంత్రం మోత్కూరు మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ మనవరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమితులయ్యారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ అధ్యక్షతన శంకరమ్మ, శ్వేతలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నీళ్లు నిధులు ఉద్యోగాలు, అనేక ఆంక్షాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ బందిలో చేరి పదేళ్లలో అమరులను, కవుల కళాకారులను గుర్తించలేదన్నారు. రెండేళ్ల క్రితం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కవులను, కళాకారులను గుర్తించిందని, అందులో భాగంగానే అందెశ్రీ, గద్దర్ లను గుర్తించి కోటి రూపాయలు ఆర్థిక సాయం అందజేసిందని పేర్కొన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బారాస ప్రభుత్వం హాయంలో ఫాంహౌస్, ప్రగతి భవనం కట్టుకొని రాష్ట్రాన్ని దోచుకోవడం, దాచుకోవడం తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. పేదలకు రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వలేదని, తమ ప్రభుత్వ హాయంలో రేషన్ నూతన రేషన్ కార్డులు,సన్న బియ్యం, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంతో పాటు 200 ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఎస్, ఎస్టీ, గురుకుల పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచారని తెలిపారు. విద్య రంగాన్ని బలోపేతం చేయుటకు ప్రతి నియోజకవర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటి గ్రేడ్ పాఠశాలలను మంజూరు చేసిందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలైన నారాయణ శ్రీ చైతన్య ర్యాంకులలో పోటీపడి సాంఘిక సంక్షేమ పాఠశాల 99.9 కళాశాలలో 90% పైగా విద్యార్థులు మార్కులు సాధించారని పేర్కొన్నారు. తాను నల్లగొండ జిల్లా మంత్రిగా ఉన్నానని, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని, ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారన్నారు. అనంతరం సభ అధ్యక్షతన వహించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు 1969 నుంచి బలమైన ఉద్యమం మొదలైందని, అనేకమంది త్యాగాల పునాదితో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఈ పోరు బాటలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి మారోజు వీరన్న నుంచి , బెల్లి లలిత, కాసోజు శ్రీకాంతాచారి, దొడ్డు కొమురయ్య,తో పాటు 4000 మంది అమరులయ్యారని తెలిపారు. 2009 మలిదశ తెలంగాణ ఉద్యమం సమయంలో రాష్ట్ర ఏర్పాటుకు 2009 నవంబర్ 29 కాసోజు శ్రీకాంతాచారి అగ్నికి అహుతులై అమరుడయ్యాడని, విద్యార్థులు బలిదానాలు కావొద్దని అప్పటి యూపీఎస్ చైర్ పర్సన్ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సంపూర్ణంగా సహకరించిందన్నారు. ఈ క్రమంలోనే అప్పటి కేంద్ర హోంమంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంట్లో ప్రకటన చేయగానే సమైక్యవాదులు చంద్రబాబు చిరంజీవి తెలంగాణను వ్యతిరేకించారని, నేడు వారికి తెలంగాణ పై మాట్లాడే హక్కు లేదని హెచ్చరించారు. అమరవీరుల కుటుంబాల నుంచి కాసోజు శంకరమ్మను, భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ సేవలను గుర్తించి వారి మనవరాలైన శ్వేత లకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా కమిషన్ సభ్యులుగా నియమించడం పట్ల రేవంత్ రెడ్డికి సామేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న,మార్కెట్ చైర్ పర్సన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, నిమ్మనగోటి జోజి జిల్లా కార్యదర్శి అవిశెట్టి ఆవిలిమల్లు, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, పీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, యుగంధర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా కళాకారుడు మిద్దె రామ నర్సయ్య ఆటపాటలతో ఉర్రూతాలాడించారు .ఈ క్రమంలో శ్రీకాంతాచారి పాట పాడినప్పుడు శ్రీకాంతచారి మాతృమూర్తి శంకరమ్మ బావోద్వానికి గురై కంటతడి పెట్టారు. అనంతరం కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేతలకు మంత్రి లక్ష్మణ్ ఎమ్మెల్యే సామేల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



# కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు సాధ్యం

**సంక్షేమ పథకాలకు గురించి బిఆర్ఎస్ నాయకులు ప్రజలను అడిగి తెలుసుకోవాలి**

**గత ప్రభుత్వం ఒక రేషన్ కార్డ్ అయినా ఇచ్చిందా**

**కనీసం రేషన్ కార్డుల పేరు మార్పు అయినా చేసిందా...**

**దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా...**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డు సన్న బియ్యం**

**ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇల్లు ఉచిత బస్సు**

**ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**ఎవరి ప్రభుత్వం హాయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయో చర్చకు సిద్ధమా**

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు గద్దగూటి మహేందర్ ముదిరాజ్**

**మహేశ్వరం మే 29, వార్త వేదిక సూర్య** : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గద్దగూటి మహేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి హామీల నెరవేర్చలేకపోయిందని అందుకే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రజలకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్, పేదోటి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, రేషన్ కార్డులో పేరు మార్పు, వృద్ధాప్య పింఛన్లు, వితంతువు పెన్షన్, రైతులకు రుణమాఫీ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గత ప్రభుత్వం పేదలను నమ్మించి మోసం చేసిందని దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మోసం చేయలేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసినందుకే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపించారని ఆయన గుర్తు చేశారు. కానీ ఇప్పుడు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సంక్షేమ పథకాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. మహేశ్వరంలో ఏ కాలనీలోనైనా ప్రజలకు సంక్షేమ పథకాల వస్తున్నాయో లేవో తెలుసుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కోసం నిరుద్ర కృషి చేస్తుందని ప్రజా సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణ వాస్తవం లేదని ప్రజలే ప్రభుత్వానికి అండగా ఉన్నారని వారికి సంక్షేమ పథకాల గురించి తెలియకపోతే ప్రజలను అడిగి తెలుసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజలకు తెలియాలని డబ్బు చప్పుడు ద్వారా తెలియజేస్తూ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వస్తున్నాయని తెలుసుకొని మరి సంక్షేమ పథకాలు అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలుసుకోవాలని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన అన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- ఆరెగూడెంలో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు!**

**- విప్ బీర్ల ఐలన్న సహకారంతో స్పందించిన సర్పంచ్ పాలకవర్గం**

**మోటకొండూరు, మే 29 (వార్త వేధిక సూర్య ):-** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో ప్రజల సమస్యలను బాధ్యతగా తీసుకుని, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ గ్రామ పాలకవర్గం ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామంలో ఎదురవుతున్న లో-వోల్టేజ్, విద్యుత్ సమస్యలను గుర్తించిన గ్రామ సర్పంచ్ పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్ ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు తక్షణమే స్పందించారు. ఈ సమస్య తీవ్రతను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య (ఐలన్న) దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఐలన్న సానుకూలంగా స్పందించి అందించిన ప్రత్యేక సహకారంతో, గ్రామానికి తక్షణమే 25 కేవీ నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకొచ్చారు. శుక్రవారం ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామంలో విజయవంతంగా ఏర్పాటు చేసి, ప్రజల దీర్ఘకాలిక విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్న సర్పంచ్, పాలకవర్గ పనితీరుపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొల్లూరి హరిబాబు, పేరబోయిన కృష్ణ, పేరబోయిన రాజశేఖర్, ఎల్లయ్య మరియు గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**